Whatsapp No: 9440662699

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

RNI No. APTEL 2015/ 66622

రాజధాని వార్తలు
వార పత్రికకు
మంగళగిరి, అమరావతి నుంచి విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం: 9440662699
Email : Info@rajadhanivartalu.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

మీరూ స్పందించండి
మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజధాని వార్తలు వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా
ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.
94406 62699

అమరావతి సంపుటి : 2 సంచిక 36, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక మే, సోమవారం29-ఆదివారం 4,జూన్ 2017

## నజరానాలు కాదు

# క్రీడలకు ప్రోత్సాహం కావాలి



**అమరావతి** : తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్వయంగా క్రీడాకారులుగా చేసి, గుర్తింపుతెచ్చుకున్న తర్వాత ప్రభుత్వాలు పోటీపడి నజరానాలు ప్రకటించడం కాదు.. మనగ్రామాల్లో,పట్టణాల్లో, నగరాల్లో పిల్లలు వారికి తీసిపోరు. వారిని గుర్తించి, క్రీడల్లో ప్రోత్సహిస్తే రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు గౌరవం దక్కుతాయి. ప్రపంచ క్రీడారంగంలో మనకంటూ ఒక స్థానం ఉంటుంది.

అయితే ఇక్కడి పరిస్థితులు దిగజారుతున్నాయి. సమ్మర్ కోచింగ్‌కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియానికి వచ్చే పిల్లలందరికీ శిక్షణానంతరం అరటిపండు, కోడిగుడ్డు వంటి పౌష్టికాహారం ఇచ్చేవారు. ఇందుకు నిధులు మంజూరు చేసేవారు. ప్రస్తుతం ఆపరిస్థితిలేదు.. హ్యాపీ సండేకోసం రోడ్లమీద వేసే డ్యాన్సులకు ఖర్చుపెడుతున్నారు గాని, దేశ భవిష్యత్‌లో సింధు,సైనా, సానియా లాంటివారిని తయారు చేయడంలో మాత్రం తీవ్ర అలక్ష్యం చూపుతున్నారు. సొంతంగా కష్టపడి ఒక స్థాయికి చేరుకున్న తర్వాత ప్రచారం కోసం కోట్లు కుమ్మరించడం కాకుండా రాష్ట్రంలో సరైన క్రీడాస్థలాలను, క్రీడాకారులను తయారు చేయడానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పౌరులు కోరుతున్నారు.

### వేసవి శిక్షణ శిబిరాలపై ప్రభుత్వం చిన్నచూపు

వేసవి శిక్షణ శిబిరాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. రెగ్యులర్‌గా నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలకు హాజరువుతున్న పిల్లలకు అరటిపండు, గుడ్డు వంటి పౌష్టికాహారం ఇవ్వడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వేసవి క్రీడా సామగ్రి కోసం రూ.7 వేలు, కోచ్‌కు, ఇతర ఖర్చులకు రూ.3 వేల చొప్పున ప్రభుత్వం కేటాయిచింది. అయితే పౌష్టికాహారాన్ని మాత్రం విస్మరించింది. రాష్ట్రంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం చిన్నారులకు పౌష్టికాహారం పేరుతో అరటి పండ్లు, గుడ్డు, బిస్కెట్లు ఇవ్వడం ఆనవాయితీ. ఒక వేళ నిధులు లేకపోతే దాతల సాయంతో అయినా పౌష్టికాహారం అందించేవారు. ఎన్నడూ లేని విధంగా ఈఏడాది పిల్లలకు అలాంటివేమీ ఇవ్వడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో నగర క్రీడా ప్రముఖులు విమర్శిస్తున్నారు.

### నీరసించిపోతున్నారు....

విజయవాడ సహా జిల్లాలో సుమారు 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. వాటిలో వెయ్యి మంది

- మిగతా 3 లో



# అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు

**విశాఖ:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టీరామారావు జయంతి ( మే28) సందర్భంగా ప్రతి ఏడాదీ నిర్వహించే మహానాడును ఈ ఏడాదికూడా ఏర్పాటు చేశారు. సాగరతీరాన ఇసకవేస్తే రాలనంత జనంతో రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. విశాఖలోని ప్రతి రోడ్డు ఇంజనీరింగ్ కాలేజీ మహానాడుకు దారితీసేదే.. మహానాడులో ఉదయం టీడీపీ ప్రతినిధుల నమోదుతో కార్యక్రమం జరిగింది. ఇందులో చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలను చంద్రబాబు ప్రారంభించారు. పలువురు నేతలు ఆయన్ను కలిసి అభివాదం చేశారు. నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయనకు శాలువాలు, పూలమాలలు వేసి స్వాగతం తెలిపారు. హేమాహేమీలతో మహానాడు వేదిక కళకళాలాడింది. "మా తెలుగు తల్లికి మల్లెపూవు దండ" పాటతో మహానాడును ప్రారంభించారు. అనంతరం గత ఏడాది చనిపోయిన టీడీపీ కార్యకర్తలకు నివాళి అర్పించారు. పసుపు పండుగకు రెండు తెలుగు రాష్ట్రాల పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో విచ్చేశారు.

### కిటకిటలాడుతున్న మహానాడు ప్రాంగణం

మహానాడులో పాల్గొనేందుకు తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం కిటకిటలాడుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న కార్యకర్తలతో రైల్వేస్టేషన్ కిక్కిరిసిపోయింది. అక్కడి నుంచి వారిని ప్రత్యేక బస్సుల్లో సభా ప్రాంగణానికి తరలిస్తున్నారు. మహానాడు వేదిక వద్ద నమోదు

- మిగతా 2 లో

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

**అమరావతి** : రంజాన్ ఉపవాస కాలం అదివారం నుంచి మొదలవుతుందని ఉత్తరప్రదేశ్‌లోని మార్కాజి చాంద్ కమిటీకి చెందిన ఖలీద్ ఫిరంజీ మాహాలి తెలిపారు. ఆకాశంలో శుక్రవారం నెలవంక కనిపించలేదు. దీంతో మే 28 ఆదివారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభంకానున్నట్లు తెలిపారు. జమ్మూకాశ్మీర్ ముఖ్యముంత్రి మోహబూబా ముఫ్తీ శుక్రవారం దీనిపై సమీక్షించారు. ఆ రాష్ట్రం పోలీసులు, జిల్లా అధికారులతో సమావేశమై రంజాన్ ఏర్పాటు, భద్రతా చర్యలపై చర్చించారు.

- వివరాలు 5 లో




## ఆరోగ్యానికి భరోసా

# 'స్మార్ట్ కార్ట్' ఫుడ్

**రాజధాని ప్రత్యేక ప్రతినిధి, మైసూరు** : చాలా మంది ఆరోగ్యప్రేమికులు ఎక్కడపడితే అక్కడ చిరుతిళ్లు, అల్పాహారం తినడానికి అస్సలు ఇష్టపడరు. ఎందుకంటే ఆరోగ్యకరమైన వాతావరణంలో ఆహారపదార్థాలు వండారోలేదో అన్నదే వారి భయం. ఇకపై స్టార్ హోటల్ లోని శుభ్రత తోపుడు బళ్లమీదకు వస్తుంది. అలా ఎలా సాధ్యం అంటున్నారా ? సెంట్రల్‌ఫుడ్ టెక్నోలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్-(సీఎఫ్‌టీఆర్‌ఐ) మైసూర్, ఆధునిక సాంకేతికతతో స్మార్ట్‌కార్టు(తోపుడు బండి)ను తయారు చేసింది. ఈ స్మార్ట్‌కార్ట్‌లో అత్యుత్తమ, నాణ్యమైన, ఆరోగ్యకరమైన స్ట్రీట్‌ఫుడ్‌ను భోజన ప్రియులకు అందించవచ్చు. దీనిలో వంటలు చేయడానికి రాత్రిపూట లైట్లకోసం కరెంటుపై ఆధారపడనక్కర్లేదు. బండిపై సోలార్ పలకలు ఉంటాయి. అంతేకాకుండా ఇన్వెర్టర్ కూడా అమర్చి ఉంటుంది. ఇది సోలార్ శక్తితో పనిచేస్తుంది. ఈ స్మార్ట్‌కార్ట్‌లో స్టైయిన్‌లైస్ స్టీలు (ఫుడ్ ఐటమ్స్



డైరెక్టర్.ప్రొఫెసర్ రామ్ రాజశేఖరన్

తయారీకోసం) కిచెన్, రిఫ్రిజిరేటర్, భోజన పదార్థాలు వేడి చేసుకోవటానికి ఓవెన్, తాగునీరు, వేస్ట్ వాటర్ కొరకు వేరుగా సింక్‌లు ఉంటాయని సంస్థ డైరెక్టర్.ప్రొఫెసర్ రామ్ రాజశేఖరన్ వెల్లడించారు. గ్యాస్‌సిలిండర్, డస్ట్‌బిన్‌లు కూడా ఈ బండిలోనే ఉండటంతో కస్టమర్లు పూర్తిగా సంతృప్తి చెందుతారన్నారు.

స్వచ్ఛభారత్‌కు మనవంతు సహాయం అందించడం కోసం ఈ బండిని రూపొందించామని శేఖరన్ తెలిపారు.ఈ తోపుడు బండిపై సోలార్ పానెల్ పర్యావరణానికి ఎంతగానే తోడ్పడుతుంది. అంతేకాకుండా స్వయంసమృద్ధిగా ఉండేందుకు బ్యాటరీలో విద్యుత్ శక్తిని నిల్వచేస్తుంది. 6 గంటల వరకు విద్యుత్‌ను నిరంతరం సరఫరాచేసే 15వాట్ల ఇన్వెర్టర్ ఇందులో ఉంది. దీంతో ఖర్చు లేకుండా, కాలుష్య రహితంగా ఉండే విద్యుత్ శక్తి ఈ కార్ట్‌కు ఉపయోగపడుతుంది. 4 అడుగుల వెడల్పు, 6 అడుగుల పొడవుతో ఉండే ఈ స్మార్ట్‌కార్ట్‌కు అమర్చిన చక్రాల ద్వారా ఎక్కడికైనా నెట్టుకుని




ఎస్ఎమ్ కార్ట్

పోవచ్చు. లేదంటే ఈ బండిని మినీలారీలో కావాల్సిన చోటికి తరలించవచ్చు. ఆహార నిల్వలో ఉష్ణం, శీతలం, పీహెచ్‌ను పరిగణలోకి తీసుకుంటారు. అయితే ఇవన్నీ ఈ బండిలో ఉండటంతో బాక్టీరియా, వైరస్ దీని దరికి చేరవు. మాడ్యులార్, డిజైన్‌తో ఉండి, వంట చేసి, నిల్వచేయడం , కస్టమర్లకు సర్వ్ చేయటం సులువుగా ఉంటుంది. ప్రారంభ ధర రూ.60 వేల నుంచి ఆధునిక హంగులైన క్లౌడ్ కంప్యూటింగ్, రిమోట్ మానిటరింగ్ లాంటి అత్యున్నత సౌకర్యాల స్మార్ట్‌కార్డ్ పదిలక్షల వరకు ఉంటుంది. స్మార్ట్‌కార్ట్ కొనదలచినవారు సి.ఎఫ్.టి.ఆర్.ఐ డైరెక్టరును ఈ మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు director@cftri.res.in స్మార్ట్‌కార్ట్ కోన్నవారికి ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖ నుండి 25% సబ్సిడీ లభిస్తుంది. స్మార్ట్ సిటీలో స్మార్ట్‌కార్ట్ ఫుడ్‌తో స్మార్ట్‌గా జీవించండి.

రాజధాని వార్తలు
కలం

# జనులా పుత్రుని కనుగొని పొగడగ

**పుత్రోత్సాహము తండ్రికి**
**పుత్రుడు జన్మించినపుడె పుట్టదు**
**జనులా పుత్రుని కనుగొని పొగడగ**
**పుత్రోత్సాహము నాడు కలుగుర సుమతి**

ఇప్పుడంటే ఇంగ్లీషు మీడియం చదువులొచ్చి సుమతీ శతకాలు, వేమన శతకాలు ఎవరికీ రాకుండా పోతున్నాయి గాని, ఇదివరలో ఈ ఆణిముత్యాలు అందరినోట నుంచి రాలేవి. 2-3 క్లాసుల్లోనే దాని తాత్పర్యంతో సహా వివరించగలిగి ఉండేవాళ్లు. చిన్నప్పటి నుంచి అవి చదవడం వల్ల మనుష్యులకు, సమాజానికి వ్యతిరేకంగా ఏపని చేపట్టినా ఎక్కడో మనస్సు మూలల్లో ఎక్కడో అపరాధ భావం తొంగిచూసి తప్పుడు నడక నడవడానికి తడబడేవాళ్లు.

ఇంతకీ ఈ పద్యానికి అర్థం ఏమిటంటే కొడుకు పుట్టగానే సంతోషం కలగదు..పెరిగి పెద్దవాడై సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తేనే సమాజం గుర్తించి, గౌరవించి పొగుడుతున్నప్పుడు తండ్రి నిజంగా గర్విస్తాడని అర్థం. అంతగా ఊరి జనాలు అభినందించినప్పటికీ కొడుక్కి ఆ పొగరు తలకెక్కుతుందని తండ్రి ఎప్పుడూ కుమారుడిని ప్రత్యక్షంగా పొగిడిన సందర్భాలు ఉండేవికావు.

అంగరాజ్యం రాజుగారికి ఒక అందమైన పక్షిని కానుకగా ఇచ్చారు. దాన్ని చూసి ముచ్చట పడ్డ రాజుగారు దాన్ని అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. రోజూ దాని కోసం మంచి పండ్లు, వసతులు అన్నీ కల్పించారు. అయితే ఆ పక్షి ఏం చేసినా కొంచెం కూడా ఎగరడం లేదు. ఎంతో మంది వైద్యులు ఎన్నో పరీక్షలు చేశారు. చికిత్సలు చేశారు. అయినా ఎగరడం లేదు..పక్షికుండే సహజ లక్షణం ఎగరడం లేకపోవడం లేకపోవడం ఏమిటా అని రాజుగారు ఎంతగానో బాధపడ్డారు. ఒక రోజు రైతు వచ్చాడు.. ఆపై పక్షి ఎగురుతూ కనిపించింది. ఆశ్చర్యపోయిన రాజు ఏం చేశావ్ అని అడిగారు ఆనందంగా.. ఏం లేదు ప్రభూ..అది కూర్చున్న చెట్లన్నీ నరికేసాను.. దీంతో అది ఎగిరింది అన్నాడు రైతు.. కూర్చున్న చోటికే అన్నీ అమర్చితే ఎవరైనా సరే సహజ గుణాలను కోల్పోతారు అన్నాడు రైతు..

మనం పిల్లలను పెంచాల్సింది ఈ కోణంలోనే..తండ్రులు మంత్రులని, అధికారులని చిన్నప్పటి నుంచే హంగు ఆర్భాటాల మధ్య పెంచి వారికి జీవిత విలువలు తెలియకుండా పోతోంది. అందుకే పూర్వకాలంలోని రాజులు తమ కుమారులను శిక్షణకోసం గురువుల వద్దకు పంపేవారు. అక్కడ వారు సామాన్య ప్రజలతో కలసి అన్ని విషయాలు నేర్చుకునేవారు. దీంతో ప్రజల సాధకబాధకాలు అర్థం చేసుకొని వారిక్షేమం కోసం పరిశ్రమించేవారు. తాతలు, తండ్రులు మంత్రులని కాకుండా సామాన్యుడి సాధకబాధకాలు అర్థం చేసుకునే విధంగా తమ పిల్లలకు విద్యాభ్యాసం, క్రమశిక్షణ, అలవాటు చేయాలి. అలాంటి వాతావరణంలో పెరిగిన వ్యక్తులే దేశానికి అవసరం. వారే తల్లిదండ్రులకు పుత్రోత్సాహం కలిగిస్తారని చెప్పక తప్పదు.




వేసవి తాపం నుంచి ఊరట కల్పించేందుకు విజయవాడ బస్టాండ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జంబో కూలర్

# పౌరులు-చట్టాలు

## Law-Citizen



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram@gmail.com



13

ఇక్కడ మనం గమనించాల్సిన అంశం ఒకటి ఉంది. ఈ వివక్షను రుజువు చేయడానికి ఫిర్యాది దారుడు కోర్టు పరిగణనలోనికి తీసుకోగల,విశ్వసనీయమైన అంశాలను సమర్పించాల్సి ఉంటుంది. సాక్ష్యాల విలువ సంఖ్యలో ఉండదు.విశ్వసనీయతలో ఉంటుంది.

(ఎ) కోర్టుల ఇలాంటి ఫిర్యాదు విచారణలో సాధారణ అవగాహన నివేదిక కాలానికి సంబంధించిన పూర్వాపరాలు,వాస్తవానికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని క్షుణంగా పరిశీలించడం జరగుతుంది.

(బి) విభజనాంశాలు శాస్త్రీయత,తర్కానికి లోబడి ఉండనవసరం లేదు.

(సి)శాసనకారుల పట్ల వారి విశ్వసనీయత,విచక్షణ జ్ఞానాన్ని పరిగణిస్తూనే, చట్ట పరిస్థితుల ప్రభావం వంటి వాటిని,కారణ సహితమైన ఆధారంగా స్వీకరించడం జరుగుతుంది.రాజ్యాంగబద్ధమైన హేతువులతోనే తెలియని, తెలియజేయని కారణాల వలన కొందరు వ్యక్తులు సమస్యలు పట్ల శత్రుత్వ లేక విచక్షభావాలను చూపిన ఆరోపణలు చట్టబద్ధమైనవి పరిగణించడం జరుగుతుంది.

(2) భారతరాజ్యంగంలోని 15 వ అధికరణం(ఆర్టికల్స్) ప్రకారం మతము, రంగు, జాతి, కులము,స్త్రీ, పురుష తేడా జన్మించిన స్థలము వంటి బేధములు చూపకూడదు.వాటిని నిరోధించాలి. ఈ హక్కు సాధారణ ' సర్వసాధారణమైనది కాదు, అంటే పౌరులు పౌరుల మధ్య కాదు. ప్రభుత్వం, పౌరుల మధ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా పౌరులకు ఇవ్వబడిన హక్కు అంటే ప్రభుత్వం ప్రజల పట్ల కులము, మతము, జాతి, స్త్రీ, పురుష విచక్షణ జన్మస్థలం వంటి తేడాలతో ఎలాంటి చట్టాలు చెయ్యకూడదు.

(ఎ) పై కారణాల వల్ల దుకాణాలు హోహోటళు ప్రజల వినోద కేంద్రాలలో ప్రవేశానికి అభ్యతరం పెట్టకూడదు.

(బి)ప్రభుత్వ ధనంతో సంపూర్ణ లేక విదేశీ యాజమాన్య హక్కులు ఉన్న బావులు, చెరువులు, స్నానఘట్టాలు, ప్రజల విశ్రాంతి భవనాలు పౌరులందరికీ సమానంగా ప్రవేశ, ఉపయోగఅవకాశాలుఇవ్వాలి.అభ్యంతరాలు పెట్టకూడదు.

15(2)అధికరణం ప్రైవేటు వ్యక్తులకు వ్యతిరేకంగా పౌరులకు గల అధికారం తెలియజేస్తుంది. మినహాయింపు : ప్రతి నిబంధనకు మినహాయింపులు ఉంటాయి. ఎందుకంటే కొన్ని ఆచరణలో ఇబ్బందులు ఎదుర్కొవలసి ఉంటుంది.భావనలు వేరు, వాస్తవం వేరు భారతరాజ్యాంగం 15 వ అధికరణ 1 మరియు 2 నిబంధనలకు కింద మినహాయింపులు ఉంటాయి.

(ఎ) ప్రభుత్వం, స్త్రీలు బాలల సంక్షేమం గురించి ప్రత్యేక ఏర్పాట్లు చేయవచ్చు.ఇది అధికరణ 15(3) క్రింద వస్తాయి. ఉదాహరణకు మహిళలకు బస్సుల్లో రైళ్లలో, రిజర్వేషన్లు ఫ్యాక్టరీలలో నియమిత పని గంటలు వగైరా.బాల కార్మికుల చట్టం ప్రకారం మైనరు బాలలను, ఎలాంటి కార్మిక వృత్తులలోని ఉపయోగించుకోకూడదు.అలా ఉపయోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటారు.

(బి) అధికరణం 15(4) క్రింద ప్రభుత్వం షెడ్యూల్, కులాలు, తరగతులు వెనుకబడిన జాతులు ఆర్థికంగా బలహీనుల తోడ్పాటుకి ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చు.అయితే ఇది కేవలం ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి కల్పించబడిన వీలు మాత్రమే. తప్పనిసరిగా చేయబడిన అనే నిబంధన కాదు. ప్రభుత్వం విచక్షణాధికార క్రిందకు వస్తుంది.

**(సశేషం)**

# అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు

(మొదటిపేజీ తరువాయి)

కార్యాక్రమాన్ని ప్రారంభించారు. కీలక నేతలు వేదిక వద్ద ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**రుచికరమైన భోజనాలు**

మూడు రోజుల పాటు జరిగే మహానాడు కార్యక్రమాలకు హాజరయ్యే వారికోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనాలు సిద్ధం చేశారు. ప్రతి రోజు 30 వేలమందికి భోజనాలు అందించేందుకు పార్టీ వర్గాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాయి. ఇందుకోసం 12 టన్నుల బియ్యం, 8టన్నుల పలావు రైస్, 100 బ్యాగుల పప్పులు, 500 (25కెజీ) నూనె డబ్బాలు, 40 బస్తాల ఇడ్లీ రవ్వ, సరఫరా చేశారు. దీంతోపాటు కృష్ణా,ఉభయగోదావరి జిల్లాలకు చెందిన వంటవాళ్లు, 600 మంది సప్లయర్లు ఉన్నారు. భోజనాల్లో అన్ని ప్రాంతాలకు చెందిన ప్రముఖ వంటకాలను ఆహ్వానితులకు రుచి చూపుతారు. ఇందులో భాగంగా ఆత్రేయపురం పూతరేకులు, కాకినాడ కాజాలు, బెల్లం అరిసెలు వంటివి ఉన్నాయని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు.

**నటి కవిత అలక**

అట్టహాసంగా జరుగుతున్న మహానాడులో టీడీపీ నేత, సినీ నటి కవిత అలిగారు. మహానాడుకు హాజరైన తనను వేదికపైకి పిలవలేదంటూ కవిత కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం ఆమె మహానాడు ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేదికపై కూర్చోబెట్టారని, అధికారంలోకి వచ్చాక అవమానిస్తున్నారని కవిత మీడియాతో చెప్పారు.


## నా చివరి రక్తం బొట్టువరకు రాష్ట్రం కోసం పనిచేస్తా

### చంద్రబాబు

రాజధానిని బ్రహ్మండంగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని, రూ. 40 వేల కోట్ల ఖరీదు చేసే 33,500 ఎకరాల భూమిని రైతులు ఇచ్చారని, వారి నమ్మకాన్నివమ్ముచేయమన్నారు. అనేక కీలక తీర్మానాలపై, కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై నిర్ణయాలు తీసుకున్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పౌరసరఫరాల శాఖ ద్వారా సంక్రాంతి కానుక, రంజాన్‌తోఫా, క్రిస్మస్ గిఫ్టలను అందచేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ సెంటర్‌గా ఉంచామని, పెట్టుబడులు వస్తే ఉద్యోగాలు వస్తాయని నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామని, బలహీనవర్గాలకు గొర్రెలు, పాడిపశువులను సబ్సిడీరుణాలపై అందిస్తున్నామన్నారు. సామాన్యుల ఆరోగ్యంకోసం ప్రైవేటు-ప్రభుత్వ భాగస్వామ్యంతో ఆసుపత్రులను ఆధునీకరిస్తున్నామన్నారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మారుస్తామని చంద్రబాబు మహానాడు సభలో ప్రకటించారు.



# ఎన్టీఆర్ ఆశయసాధనకు కృషి





## సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం:**

ఎన్టీఆర్ ఆశయసాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న తెదేపా మహానాడులో ఆయన ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు గుర్తుపెట్టుకోవాల్సిన ఒకే ఒక్క వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ మహనీయుడి అడుగు జాడల్లో నడుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా తాను ముందుకు పోతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

**అభివృద్ధి కోసం రాజీ**

పార్లమెంటులో అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్ర బిల్లు పెట్టింది. కానీ ఏపీ ప్రత్యేక హోదాకు చట్టబద్ధత కల్పించలేదు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం హోదా ఇవ్వకున్నా అందులోని వసతులు కల్పిస్తామని హామీ ఇవ్వడంతోనే కేంద్ర ప్రభుత్వం రాజీపడ్డా. ఇప్పటికే చాలా విభాగాల్లో ప్రోత్సాహం అందించింది. రాష్ట్రాభివృద్ధి కోసమే అమెరికాలో 14 రోజులు కాలినడకన తిరిగాను. యువకులకు ఉద్యోగాలు దొరుకుతాయని ఆయా సంస్థలను ఏపీకి ఆహ్వానించాను.

**పురస్కారాలు నడిచొచ్చాయి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి దేశ స్థాయిలో 45 పురస్కారాలు లభించాయి. ఒక్క ఎలక్ట్రిసిటీ విభాగంలోనే 19 వచ్చాయి. సాగునీరు, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, ఇతర విభాగాల్లోనూ అవార్డులు వచ్చాయి. ఐతే తలసరి ఆదాయంలో దక్షిణ భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉంది. కేరళ, కరా?టక, తెలంగాణ, తమిళనాడు ఆదాయం ఎక్కువగా ఉంటే ఆంధ్రప్రదేశ్‌కు తక్కువగా ఉంది. దీనిని బట్టి మనం ఇంకా చాలా అభివ ృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అర్థమవుతోంది.

**చల్లని మహానాడు!**

నేనిప్పటి వరకు చాలా మహానాడు కార్యక్రమాలకు హాజరవుతున్నా. 1983 నుంచి మహానాడు చూస్తున్నా. కానీ ఈసారి వాతావరణం చాలా చల్లగా.. అనుకూలంగా ఉంది. ఇక్కడ వరుణ దేవుడు కనికరించాడు. దాంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. విశాఖ ఒక సుందర నగరం. హుద్‌హుద్ తుఫానుతో దెబ్బతింటే స్వల్ప కాలంలోనే మళ్లీ సర్వాంగ సుందరంగా దిద్దితీర్చుకొన్నాం. ఇదే సూర్తితో అన్ని పట్టణాలు, పల్లెలను సుందరీకరణ చేసుకోవాలని తమ్ముళ్లకు పిలుపునిస్తున్నా. కాస్త శ్రద్ధకనబరిస్తే అది సాధ్యమే.

**కార్యకర్తలకు రుణపడి ఉంటాను..!**

పార్టీ కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పార్టీ పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా జరిగే పనుల్లో అవినీతి లేకుండా ఉండాలని వారు కోరుకుంటున్నారని అన్నారు. దీనికి కార్యకర్తలు అండగా ఉండాలని అన్నారు. మన ప్రభుత్వం పట్ల ప్రజలు తృప్తిగా ఉండాలన్నారు. ఈ ప్రభుత్వం నా ప్రభుత్వం అని ప్రజలు అనుకొనే విధంగా చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో 85శాతం ప్రజలు తెదేపాకే ఓట్లు వేసే విధంగా చేయాలని.. దీనిని కార్యకర్తలు సాధ్యం చేయాలన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా తెదేపా నిలవాలన్నారు.

## 2 నుంచి నవ నిర్మాణ దీక్ష

**రా.వా ప్రతినిధి- అమరావతి :** నవనిర్మాణ దీక్ష జూన్ 8 వరకూ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వ కార్యదర్శి నాగులాల్లి శ్రీకాంత్ జీవో నెంబరు 1182ను శు క్రవారం జారీ చేశారు. ఏటా జూన్ 2వ తేదీన నవ నిర్మాణదీక్షా దినోత్సవంగా జరుపుకోవాని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. బెంజి సర్కిల్ వద్ద ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ దీక్షను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగంతోపాటు ప్రతిజ్ఞా కార్యక్రమాలు ప్రత్యక్ష ప్రసారాలు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రతిజ్ఞా కార్యక్రమాలు వియవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాటు జిల్లా యంత్రాంగం చేపట్టాలని జీవోలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం- హామీలు - అమలు పరిశీలన, ప్రజలే మందు- పారదర్శకత, జవాబుదారీపాలన- అన్ని స్థాయిల్లో అవినీతి నిర్మూలన, రైతులు ఆదాయం రెట్టింపు చేయడం, పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణ, అభివృద్ధితో కూడిన సంక్షేమ తదితర అంశాలపై పలువురు ప్రసంగించనున్నారు. చివర రోజైన జూన్ 8న కాకినాడలో జరిగే మహాసంకల్పం కార్యక్రమంలో చంద్రబాబు హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు ఆయా జిల్లాల్లో జరిగే నవనిర్మాణ దీక్షా కార్యక్రమాల్లో హాజరవుతారు. అలాగే నియోజకవర్గాల వారీగా ఓ ప్రత్యేక అధికారిని ఇన్‌చార్జ్‌గా జిల్లా కలెక్టర్ నియమిస్తారు.

## పొడవైన వంతెనకు ప్రధాని ప్రారంభోత్సవం



**సాడియా :** అసోంలోని లోహిత్ నదిపై నిర్మించిన దేశంలోనే పొడవైన వంతెనను శుక్రవారం ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ వంతెన అసోం- అరుణాచల్‌ప్రదేశ్‌ను కలుపుతూ, నూతన ఆర్థిక విప్లవానికి దారితీస్తుందన్నారు. తన గానంతో ప్రపంచాన్ని మంత్రముగ్ధులను చేసిన బ్రహ్మపుత్రానది కుమారుడైన ' భూపెన్ హజారిక' పేరుతో ఈ వంతెనను పిలుస్తామని, మోడీ బహిరంగ సమావేశంలో తెలిపారు. వంతెనల ద్వారా167 కిమీ దూరం తగ్గుతుందని దీంతో డబ్బుని ఆదా చేయడమే కాకుండా, ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గిస్తుందన్నారు. 9.15 కిమీ పొడవైన ఈ వంతెన అసోం, అరుణాచల్‌ప్రదేశ్ ప్రజలను ఏకం చేస్తుందన్నారు. వంతెన కోసం రూ.2,056 కోట్లు వ్యయం చేశామన్నారు.

## క్రీడలకు ప్రోత్సాహంకావాలి

**(మొదటిపెజీ తరువాయి)**

వరకూ శిక్షణ పొందుతున్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలోనే సుమారు 700 మంది పిల్లలు ఉంటారు. వీరంతా ఉదయం ఐదు గంటలకు నిద్ర లేచి ఏమీ తినకుండానే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు వచ్చి నచ్చిన ఆటలో శిక్షణ పొందుతున్నారు. సాయంత్రం కూడా వచ్చి ఆటల్లో మెళకువలు నేర్చుకుంటున్నారు. తీవ్ర ఎండలు, ఉక్కపోత, వడగాడ్పు వల్ల త్వరగా అలసిపోతున్నారు. కొందరు డీ హైడ్రేషన్‌కు గురైన నీరసించిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వద్ద నిధులు లేకపోతే దాతలను సంప్రదించి అయినా చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు నగరవాసులు కోరుకుంటున్నారు

**ప్రభుత్వం అలసత్వం ..**

గతంలో ఇసుక సీనరేజ్, లిక్కర్ సెస్ ద్వారా జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థకు స్థానికంగా నిధులు అందేవి. అయితే టీడీపీ ప్రభుత్వం ఈ నిధులను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ రాకుండా రద్దు చేసింది. దీంతో ఈ సమస్య వచ్చిందని క్రీడా సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు ప్రతిష్టాత్మకంగా రూ.1.57 కోట్ల నిధులు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన వేసవి రెసిడెన్షియల్ క్రీడా శిక్షణ శిబిరాల్లో చక్కటి పౌష్టికాహారం అందిస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రతిభగల క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు వేదికైన రెగ్యులర్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొనే చిన్నారులకు ఆటలపట్ల ఆసక్తి కలిగించేలా చూడాలని, పౌష్టికాహారం అందించాలని క్రీడా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందు తున్న క్రీడాకారులంతా రెగ్యులర్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నుంచి వచ్చిన వారేననే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని హితవు పలుకుతున్నారు.

## తాళ్లాయపాలెంలో ఉచిత వైద్యశిబిరం



**రా.వా. ప్రతినిధి,మందడం :** తాళ్లాయపాలెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు హాసినీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ రహీం బాషా తెలిపారు. మందడం గ్రామంలో నూతనంగా ప్రారంభించబడిన హాసిని మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన స్త్రీప్రసూతివైద్యులు, కంటి వైద్యం, పిల్లల వైద్యం ,జనరల్ ఫిజియన్ వైద్యులు పాల్గొని, ఆదివారం ఉదయం10గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఉచిత సేవలందింస్తామన్నారు స్థానికులు ఈ సేవలు వినియోగించుకొని మేలు పొందాల్సిందిగా ఆయన కోరారు.

## ఇఫ్తార్‌కు గ్లాసు ఆవు పాలే..!

### యూపీ ఆర్ఎస్ఎస్ ముస్లిం వింగ్

**లక్నో :** ఆహారంపై ఆర్ఎస్ఎస్ ఆంక్షలు నానాటికీ పెరుగుతున్నాయి. గ్లాసుడు ఆవుపాలతోనే ఇఫ్తార్ (ఉపవాసం) విరమించాలని ముస్లిం రాష్ట్రీయ మంచ్ (ఎంఆర్ఎం) జాతీయ కో కన్వీనర్ మహిరాజ్ ధ్వజ్ సింగ్ కోరుతున్నారు. రంజాన్ సందర్భంగా శుక్రవారాలు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందుకు ఆవు పాలు, పాలపదార్థాలే వినియోగిస్తామని ఆర్ఎస్ఎస్ ముస్లిం విభాగం తెలిపింది. గోవును రక్షించాలని, వాటి మాంసం తింటే రోగాల బారిన పడతామని ప్రచారం చేస్తోంది. ముస్లింలను పార్టీలో కలుపుకునేందుకు ఆర్ఎస్ఎస్ చీఫ్ కేఎస్ సుదర్శన్ 2002లో ఎంఆర్ఎం ను స్థాపించారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌ల్లో ఇఫ్తార్ నిర్వహించేవారు ఆవుపాలు, పాల పదార్థాలను ఉపయోగించాలని మొదటిసారిగా ఉద్బోధిస్తున్నారు. ముస్లిం పండితులు కూడా ఆవుపాలు ఆరోగ్యానికి మంచిదని, ఆవునెయ్యి, పాలు ఔషధాల్లో వినియోగిస్తారన్నారు. ఆవునెయ్యిని ఆయుర్వేదంలో వాడుతారని,అయితే ఆవు మాంసాన్ని తినడం ద్వారా రోగాల బారిన పడతారన్నారు. ఆవులను కాపాడాలని రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరపాలన్నారు. జంతువులు, పక్షులు, చెట్లు, మొక్కలను కూడా అల్లానే సృష్టించాడని, మానవత్వంతో మనం వాటిని చూడాలన్నారు. రంజాన్ ప్రార్థనలు జరుపుతుండగా ప్రేమ, సహోదరతత్వం పెంపొందాలన్నారు. సమైక్యత, సమగ్రతలపై దేశవ్యాప్తంగా సందేశాలు వెళ్లాలన్నారు. ఇఫ్తార్ సమయంలో గోవుపాలతో చేసిన మిఠాయిలు,తిను సమాజ్,అధ్యక్షుడు వసీంరైని తెలిపారు. దీంతో ముస్లిం- హిందువులు మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు.

## బలపడుతున్న నైరుతి రుతుపవనాలు

**విశాఖపట్నం :** గడచిన 24 గంటల్లో అత్యధికంగా నందిగాం, జంగమేశ్వరంలో 44 డిగ్రీలు, రాయలసీమ కర్నూలులో 43, తిరుపతి, నంద్యాల లో 41, అనంతపురంలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విజయవాడ, నెల్లూరులో 41, కాకినాడలో 39, బాపట్ల, తునిలో 38, విశాఖపట్నం, ఒంగోలు, నర్సాపూర్, మచిలీపట్నం, కావలిలో 37, కళింగపట్నంలో 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణ కంటే 4 డిగ్రీలు తగ్గుదలతో ఒంగోలు, 3 డిగ్రీల తగ్గుదలతో కావలిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## 2018 పద్మ అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**రా.వా.ప్రతినిధి-అమరావతి :** వివిధ రంగాలలో,నిష్టాతులైన భారత పౌరులను ప్రభుత్వం ప్రతి సంవత్సరం పద్మ అవార్డులతో సత్కరిస్తుంది. 2018 ఏడాదికి అభ్యర్థులనుండి కేంద్ర హోంమంత్రిత్వశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తులు పంపేందుకు సెప్టెంబరు 15-2017 చివరితేది. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్లై చేయాలి.(పద్మా అవార్డు, గవర్నమెంట్) వచ్చిన దరఖాస్తులు ప్రధాన మంత్రి ఆధ్వర్యంలోని పద్మ అవార్డుల కమిటీ పరిశీలించి, 2018 రిపబ్లిక్‌డే నాడు ఎంపికైన అభ్యర్థులను ప్రకటిస్తుంది.

## వైసీపీ ప్లీనరీ ఏర్పాట్లపై సమావేశం

**కర్నూలు/ నందికొట్కూరు టౌన్:** నందికొట్కూరులో జూన్ 1న నిర్వహించే వైసీపీ ప్లీనరీ ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఐజయ్య శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. అక్షర స్కూల్ క్రీడామైదానంలో నిర్వహించే ప్లీనరీకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, తదితర నాయకులు వస్తారన్నారు. ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

సమ్మర్ కోచింగ్
రాజధాని వార్తలు
రాయపూడి,పరిసర ప్రాంత గ్రామస్థులకు శుభవార్త
10వ తరగతి ఆపై చదివిన విద్యార్థులకు
అతి తక్కువ ఖర్చుతో MS office,DTP, ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.
94406 62699

## సీడ్‌యాక్సిస్ రోడ్డు నిర్మాణం

# మూరెడు ముందుకు బారెడువెనక్కి





రా.వా.ప్రతినిధి-అమరావతి :

- రోడ్డు డైరెక్షన్‌లో మార్పులు
- నిర్వాసితులకు పరిహారంలో జాప్యం

**మూ**రెడు ముందుకు బారెడు వెనక్కి అనేలా ఉంది నూతన రాజధాని సీడ్ యాక్సిస్ రోడ్డు పురోగతి. తొమ్మిది నెల్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వానికి అది సాధ్యం అయ్యేలా కన్పించడం లేదు. రోడ్డు డైరెక్షన్‌ను రెండు మూడు సార్లు మార్చడం నిర్వాసితులకు సరైన పరిహారం ప్రకటించకపోవడంతో సీడ్ యాక్సిస్ పనులు ముందుకు సాగడం లేదు. మరో వైపు రోడ్డు నిర్మాణం కోసం వందల సంవత్సరాల నాటి చెరువులు పూడ్చి వేయడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజధానిలో 29 గ్రామాలను కలిపే విధంగా నిర్మిస్తున్న సీడ్ యాక్సిస్ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. కనకదుర్గ వారధి నుంచి బోరుపాలెం వరకు 23 కిలోమీటర్ల మేర రెండు భాగాలుగా సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వం భావించింది. దాని కోసం గత ఏడాది జూన్ 25న ముఖ్యమంత్రి చంద్రబాబు వెంకటపాలెం వద్ద శంకుస్థాపన చేశారు. కృష్టానది కరకట్ట ఆనుకుని రాజధానిలోని అన్ని గ్రామాలకు ఎలాంటి మలుపులు లేకుండా నిర్మించాలని భావించారు. సీతనగరం కొండవీడు లాకుల వరకు సుమారుగా 3 కిలోమీటర్ల మేరకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు.కృష్టపాలెం భూములకు రైతులు ఇంకా ప్రభుత్వానికి ఇవ్వలేదు ఇప్పటికి ఆ భూముల్లో రైతులు వ్యవసాయం కొనసాగిస్తున్నారు. అయితే మొదటి దశలో సీతానగరం కొండవీటి లాకుల నుంచి బోరుపాలెం వరకు 18.5 కిలోమీటర్ల వరకు నిర్మించడానికి నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీకి నిర్మాణ బాధ్యతలు అప్పగించాంది ఈ రోడ్డు నిర్మాణ పనులను అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) పర్యవేక్షిస్తోంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పనులను గత ఏడాది ఆగస్టులో ప్రారంభించారు. ముందస్తు ప్రణాళికలు లేకుండా ప్రారంభించడంతో రోడ్డు నిర్మాణంలో ఆటంకాలు ఏర్పాడ్డాయి. రోడ్డు పనులు ప్రారంభించిన తర్వాత ప్రభుత్వం భూసేకరణ ద్వారా ఆ భూములను తీసుకోవాలని భావించింది తయితే భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చినా దానికి వ్యతిరేకంగా రైతులు కోర్టులను ఆశ్రయించడంతో ప్రస్తుతం ఆ భూములను ప్రభుత్వం తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ మూడు గ్రామాలకు సంబంధించి భూములు తీసుకుంటే గాని సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తి అయ్యే అవకాశం ఉంటుంది కానీ రైతులు మాత్రం రోడ్డు కోసం తమ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని తేల్చి చెబుతున్నారు. దీంతో సీడ్ యాక్సిస్ కీలకమైన మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని ఏం చేయాలో తెలియక ప్రభుత్వం తలు పట్టుకుంటుంది ఒక వేళ రైతులు భూములు ఇవ్వకపోతే ఉండవల్లి రహదారికి అనుసంధానం చేయాలని భావిస్తున్నారు సీడ్ యాక్సిస్ రోడ్డును కరకట్టకు సమాంతరంగా బోరుపాలెం వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మించాలని భావించారు. కానీ నిర్మాణ పనులు ప్రారంభించాక ఉద్దండ్రాయునిపాలెం గ్రామం నుంచి రాయపూడి వరకు రూట్‌ను మార్చారు. అక్కిడి నుంచి బోరుపాలెంకు కాకుండా దొండపాడు రోడ్డు మార్గాన్ని తిరిగి మార్చారు. వాస్తవంగా కనకదుర్గ వాకధి నుంచి బోరుపాలెం నిర్మించాల్సిన రోడ్డు కాస్తా ఇప్పుడు దొండపాడు గ్రామం వైపు మళ్ళించారు .రూట్ మార్చిన కారణంగా రాయపూడి గ్రామంలో దళితులకు చెందిన చాలా ఇళ్ళను కోల్పోవాల్సి వస్తుంది. డిజైన్ ఖరారు చేసిన సమయంలో రోడ్డు ఎలాంటి మలుపులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా పనులు కూడా ప్రారంభించారు. రాజకీయ ఒత్తిళ్ళు కారణంగా రూట్ మార్చడంతో దళితుల ఇళ్ళుకోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# కాఫీ కథ



**ఒ**కప్పుడు అందరికీ జొన్న అన్నమే ఆహారం. ఇప్పుడు సన్నన్నం తప్ప జొన్న అన్నం ఎవరికీ తెలియదు. కేవలం 7 గింజల్తో విశ్వరూపం దాల్చిన కాఫీ ఇవాళ సర్వాంతర్యామి.

7వ శతాబ్దంలో ఇథియోపియాలో ఓ గొర్రెల కాపరిపొలంలో పచ్చగడ్డిని తింటున్న గొర్రెల ఉన్నట్టుండి మత్తుగా ఉండటాన్ని గమనించాడట. కారణం-ఒకగంటకిగాని అర్థం కాలేదు. చెట్లకి కాసిన ఏవో వింత పళ్లు తినడం కారణంగా వాటిలో ఈ మార్పు వచ్చిందని కనిపెట్టాడట. తనూ తిన్నాడు. తనకీ ఆ విధంగా మొదటి కాఫీ గింజల రుచి మనిషికి అందింది.

క్రమంగా సంపన్న కుటుంబాల వారికి ఈ మత్తు అందింది. ఇస్లాం దేశాలలో ఈ గింజలతో 'గావా' అనే వైన్‌ని తయారు చేసేవారట. ఈవైన్‌ని 'వైన్ ఆఫ్ అరేబియా', డెవిల్స్ డ్రింగ్ అనేవారట. అయితే మత్తు రుచిగా, సుఖంగా ఉంది కాదా? ఈ కారణానికే క్రైస్తవ దేశాలలో ఈ గింజల ద్రావకాన్ని వింతగా చూశారు. మరి దీన్ని నిషేధించాలా వద్దా? ఎవరు నిర్ణయించాలి? పోప్‌గారి దగ్గరికి ఈ ధర్మ సందేహం చేరింది. ఆయనా కాఫీని రుచి చూశారు. చూసి తన్మయుడయిపోయాడు. నిషేధించడానికి మనసు రాలేదు. కాగా, తమ సొంతం చేసుకోవాలని మనసు ఉవిత్వళ్లూరింది. దాన్ని నిషేధించకపోగా ఈ ద్రావకానికి మతాన్ని ఇచ్చి 'పెద్దల ద్రావకం' గా అంగీకరించారు. అప్పటి నుంచీ వాటికన్‌లో ఈ కాఫీ జొరబడింది.

టర్కీలో ఈ కాఫీ ఇంకా ప్రాధాన్యం సంపాదించుకుంది. సమాజ ధర్మంలో భాగమయిపోయింది. పెళ్లికి ఫలానా అమ్మాయి వరుడుకి తగిన భార్య అవునా కాదా ఎలా నిర్ణయించాలి? ఆ పిల్ల కాఫీ తయారు చేయాలి. ఆ కాఫీ రుచిని బట్టి ఆ అమ్మాయిని ఎంపిక చేసేవారట. అది ఆ అమ్మాయి మొదటి అర్హత. ఇంకా విడ్డూరం ఏమిటంటే ఏ కారణం చేతయినా అమ్మాయి కాపురం చేస్తూ కాఫీ తయారు చేసే ఒడుపుని నష్టపోతే- భర్త కోర్టుకి వెళ్లి విడాకులకి అర్జీ పెట్టుకోవచ్చు. టర్కీ ఆడపిల్ల ఏదయినా నష్టపోవచ్చుకానీ, కాఫీ తయారు చేసే పనివాడితనాన్ని పోగొట్టుకోకూడదు.


భారతదేశంలో కాఫీ కథ ఇంకా విచిత్రమైనది. బాబూ బూడాన్ అనే సూఫీ ముస్లిం మత ప్రవక్త 16వ శతాబ్దంలో మక్కా తీర్థయాత్రకి వెళ్లి తిగిరి వస్తూ యెమన్ నుంచి ఏడు కాఫీ గింజల్ని మన దేశానికి తీసుకువచ్చాడు. ఏడు గింజలే ఎందుకు? ఇస్లాంకి 7 చాలా పవిత్రమైన అంకె కనుక. వాటిని కర్ణాటకలో చిక్ మగుళూర్ కొండల్లో నాటాడు. అప్పట్లో ఆ కొండల్ని దత్తాత్రేయ కొండలు అనేవారట. దరిమిలాను కర్ణాటక, నాగినహల్లి ప్రాంతంలో కొండల్ని ఇప్పటికీ బాబూ బుదం గిరి - అని అంటారు. 7 గింజలతో దిగుమతి అయిన కాఫీని ప్రస్తుతం 107 దేశాలకు భారతదేశం ఎగుమతులు చేస్తోంది.

ఈ కాఫీ పంటకీ అరకు లోయకీ బంధుత్వముంది. 1890 ప్రాంతంలో అరకు లోయ పొలాల్లో 3 సంవత్సరాల దిగుబడి ఇచ్చే పంటల తర్వాత పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ఈ కాఫీ పంటని అప్పటి జయపూర్ మహారాజు, బ్రిటిష్ రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతో వేశారట. ఇప్పటికీ యూరోపు 'మార్నింగ్ కాఫీకి అరకులో పండిన కాఫీ గింజలనే శ్రేష్ఠంగా చెప్పుకుంటారు. అసలు వినడానికే ఇబ్బందిగా, కాస్త వెగటుగా, కాని వాస్తవమయిన విచిత్రమైన కాఫీ ఒకటుంది. అది ఇండోనేసియాలో తయారవుతుంది. చాలా ఖరీదయిన, ఎంతో రుచికరమైన కాఫీ అది. ఇండోనేసియాలో 'సివిట్ అనే పిల్లికి కాఫీ పళ్లు తినిపిస్తారట. కాఫీ గింజలమీద ఉన్న పొట్టుకోసం పిల్లితింటుంది. పొట్టు ఊడి, గింజలు పిల్లి శరీరంలో ప్రయాణం చేసి, దాని పేగులలోంచి వెళ్తూ కొన్ని రసాయనికమైన మార్పులకు లోనవుతాయి. తర్వాత పిల్లి ఆ గింజల్ని విసర్జిస్తుంది. వాటిని ఏరి, శుభ్రం చేసి, వేయించి కాఫీ చేస్తారు. ఈ కాఫీ చాలా విలువైనది, రుచికరమైనది. ఖరీదైనది. ఒక కప్పు 5 డాలర్ల నుంచి వంద డాలర్లు ఉంటుంది. దీని పేరు 'సివిట్ షిట్ కాఫీ' (తెలుగులో' సివిట్ పెంట కాఫీ).

మా ఆవిడ చెప్పిన కథ - దాదాపు 65 సంవత్సరాల కిందట రాజమండ్రిలో ఆమె నాయనమ్మ- అంటే శ్రీపాద కామేశ్వరరావుగారి సతీమణి రూలు ప్రకారం కాఫీని చిన్న పిల్లలు తాగకూడదు. ఎందుకని? మత్తు రుచులు మరిగి చెడిపోతారని. మా అత్తగారు - అంటే ఆవిడ పెద్ద కోడలు -తన అత్తగారికి తెలియకుండా పిల్లలకి చిన్న గ్లాసుల్లో కాఫీ అందించేదట. వీళు తలుపు చాటున నక్కి - దొంగతనంగా కాఫీ తాగి ఆనందించేవారట.

ఒకప్పుడు అందరికీ జొన్న అన్నమే ఆహారం. '.... జొన్నలె తప్పన్ సన్నన్నముసున్న సుమీ' అని వాపోయాడు శ్రీనాథుడు సన్నన్నం తప్ప జొన్న అన్నం ఎవరికీ తెలియదు. అలాగే ఆలోచనలోకయినా రాని ఒకప్పటి ద్రావకం ఇవాళ నిత్యావసరమైపోయింది. కేవలం 7 గింజల్తో విశ్వరూపం దాల్చిన కాఫీ ఇవాళ సర్వాంతర్యామి.

## చందాకొచ్చర్ రోజు వేతనం రూ.2.18లక్షలు



**ఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంకు ఐసీఐసీఐ. ఆ బ్యాంకు సీఈవో చందా కొచ్చర్ ఒక రోజు వేతన మెంతో తెలుసా? అక్షరాల రూ.2.18 లక్షలట. ఈ మేరకు ఐసీఐసీఐ విడుదల చేసిన వార్షిక నివేదిక వెల్లడించింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఆమెకు రూ.7.85 కోట్లను వేతనంగా చెల్లించినట్లు ఐసీ ఐసీఐ బ్యాంకు పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఆమె జీతం 64 శాతం పెరిగిందని, ఆమె మూల వేతనం 15 శాతం పెరిగి రూ.2.67 కోట్లకు చేరినట్లు నివేదికలో వెల్లడించింది. అదే విధంగా ఈ ఏడాది హోం పెర్ఫార్మెన్స్ బోనస్ కింద రూ.2.2కోట్లను ఆమెకు చెల్లించాలి. 2015-16 ఆర్థిక సంత్సరంలో బ్యాంకు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో అప్పుడు ఇవ్వాల్సిన బోనస్‌ను 2016-17లో చెల్లించారు. ఈ జీత భత్యాలతో పాటు అదనంగా ఇతర అలవెన్సులకు చందాకొచ్చర్‌కు బ్యాంకు చెల్లిస్తోంది.

# అధర్మాన్ని , ద్వేషాన్ని రూపుమాపే రంజాన్ ఉపవాసాలు

ఏ పండుగైనా మానవాళి హితాన్నే బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే ' రంజాన్ ' పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.

ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం ' రంజాన్ నెలలో మొదటి 10రోజులు కరుణావాత్సల్య రోజులుగా, మధ్య పదిరోజుల్ని క్షమా, చివరి పదిరోజుల్ని శరణుకోరే రోజులుగా ఆచరిస్తారు.

ఖురాన్ ప్రకారం రంజాన్ నెలలో విధిగా అచరించవలసిన నియమం ' ఉపవాసవ్రతం' . ఈ ఉపవాసాన్ని పార్సీ భాషలో ' రోజా ' అని అంటారు. అరబ్బీ భాషలో సౌమ్ అని పిలుస్తారు. ఈ ఉపవాస విధిని గురించి దివ్యఖురాన్ గ్రంథం స్పష్టంగా పేర్కొంది.


రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు నిష్టగా' రోజా ' ఉపవాస దీక్షలను పాటిస్తారు. కేవలం ఆహార పానీయాలను మానివేయడం మాత్రమే 'రోజా ' కాదు. నిష్టనియమాలతో కూడుకున్న జీవన విధానం అది. తెల్లవారుజామున భోజనం చేసిన తరువాత ఆ రోజంతా ఉపవాసం ఉండే భక్తులు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరిమిస్తారు. తెల్లవారుజామున ఆహారం తీసుకోవడాన్ని ' సహర్' అనీ, సాయంత్రం ఉపవాస వ్రతదీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని ' ఇఫ్తార్' అని అంటారు. అంటే రంజాన్ నెలలో ప్రతిరోజు సూర్యోదయం పూర్వం నుంచి సూర్యాస్తమయం వరకు సుమారు 14 గంటలుపాటు కఠిన ఉపవాసదీక్షలు పాటిస్తారు. ఉపవాసదీక్ష పాటించేవారు అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా, నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారు. ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమే! దీనిని ఖురాన్ ' తఖ్వా' అని అంటుంది.

రంజాన్ మాసంలో ప్రతి దినం అయిదు పూటల నమాజు చేయడం, రంజాన్ నెలలో కఠిన ఉపవాస దీక్ష రోజా పాటించడం అనేది వయోజనులైన స్త్రీపురుషులందరికీ విధిగా నిర్ణయించబడింది. అయితే వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు, ప్రయాణంలో వున్నవారు ఈ విధి నుండి మినహాయింపబడ్డారు. ఎవరైనా ప్రయాణంలో వుంటే, వ్యాధిగ్రస్తులయితే వారు ఆ ఉపవాసాలను వేరే రోజులలో పూర్తిచేయాలి. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపేది ఉపవాసాలే. ఈ మాసంలో పేదవాడికి ఒక పూట నీవు ఆహారం పెడితే నీకు అల్లా 1000 పూటలు ప్రసాదిస్తాడు. రంజాన్ మాసమంతా ఇస్లాం మత విశ్వాసులకు పవిత్రం, పుణ్యదాయకం. ప్రాతఃకాలం సహరీతో ఉపవాస దీక్ష రోజాకు సంకల్పించి సూర్యాస్తమయం తరవాత ఇఫ్తార్‌తో విరమిస్తారు. తదుపరి తరాబీ నమాజుల్లో పాల్గొంటారు. దైవసన్నిధిలో ఉన్న అనుభూతి పొందుతూ తాదాత్మ్యతతో శారీరక అలసట, నీరసం మరచిపోతారు. శరీర శుభ్రత పాటిస్తూ నమాజుకు పూనుకొంటారు. నమాజు చేసే సమయాన ఒక్కొక్క భంగిమ ఒక్కొక్క యోగాసనమై శారీరక ద ృఢత్వాన్ని మానసిక చేతనను కలిగిస్తుంది. ఒకేసారి మనిషి బాహ్యాంతరాలు పరిశుద్ధం కావడం విశేషం.

భారతదేశంలో ముస్లింలు రాత్రి నిద్రపోయి తెల్లవారి నాలుగు గంటలకు లేచి సహర్ చేస్తారు. రాత్రి తిని నమాజ్ చదివి పడుకుంటారు అక్కడ.రంజాన్ నెల మొత్తం రెస్టారెంట్లు రోజంతా మూసివేస్తారు.బహిరంగంగా తినకూడదని, తాగకూడదని హెచ్చరికలుంటాయి. దుబాయిలోని ఏకైక హిందూ దేవాలయమైన కృష్ణ మందిరంలో భక్తులకు ప్రసాదాన్ని రంజాన్ నెలలో ఇఫ్తార్ వేళల తర్వాతే ఇస్తారు.

గల్ఫ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయుల వివరాలు పేర్కొంటూ ఈ పుణ్య మాసంలో వారికి క్షమాభిక్ష పెట్టి జైళ్ల నుంచి విడుదల చేయాల్సిందిగా ఇక్కడి రాజులకు భారతీయ దౌత్య కార్యాలయాలు ప్రత్యేక అభ్యర్థనలు చేస్తాయి. ఖురాన్‌ను కంఠస్థం చేసిన ఖైదీలను కూడా శిక్ష తగ్గించి విడుదల చేస్తారు.స్వదేశానికి వెళ్లడానికి విమానం టికెట్లకు డబ్బు లేకుండా జైళ్లలో మగ్గుతున్న భారతీయులకు మతంతో నిమిత్తం లేకుండా తమ జకాత్ సొమ్ముతో విమాన టికెట్లను అనేకమంది అరబ్బులు అందించడం విశేషం. సాధారణంగా ముస్లింలు ప్రతిరోజూ ఐదుసార్లు నమాజు చేయడం అందరికీ తెలిసిందే! వీటికి తోడు రంజాన్ నెలలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. ఈ నెలలో సాయం సంధ్యవేళలో (ఇషా) ఫర్జ్ నమాజ్ తర్వాత అదనంగా ఇరవై రకాత్ ల ' తరావీహ్' నమాజ్ చేస్తారు. రంజాన్ నెల 21వ రోజు నుంచి చివరివరకూ ఒక ప్రత్యేకత వుంది. అదే ' ఏతెకాఫ్ ' . 'ఏతెకాఫ్ ' అంటే ఒకరకమైన తపోనిష్ఠ. దీనిని పాటించదలచినవారు మసీదులోనే ఒక ప్రక్క దేరాలా ఒక తెరను కట్టుకుని అక్కడ దైవధ్యానం, ప్రార్థనలు, ఖురాన్ పారాయణం చేయడంలో నిమగ్నమయివుంటారు. ఈ సమయంలో ' ఏతెకాఫ్ ' వున్నవారు బలమైన కారణం వుంటే తప్ప మస్జిద్ వదిలి బయటకు పోకూడదు.

రంజాన్ నెలలోని 27వ తేదీన ' షబ్-ఎ-ఖద్ర్ ' జరుపుకుంటారు. దివ్యఖురాన్ ఈ రోజున్నే అవతరించిందని భావించే ముస్లిం సోదరులు ఆ రోజు రాత్రి జాగరణ చే ప్రార్థనలు చేస్తూ గడుపుతారు. ఆ రాత్రి భక్తితో కఠోరదీక్షతో ప్రార్థనలు చేసేవారికి 83 సంవత్సరాల పాటు ప్రార్థనలు చేసిన ఫలం దక్కుతుందనే నమ్మకం వుంది. ఆ రాత్రి చేసే ప్రార్థనల వల్ల సర్వపాపాలు తొలగిపోతాయని భావిస్తారు. - ఖాన్




## జకాత్

రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనాపరులు, సంపన్నులు రంజాన్ నెలలో ' జకాత్ ' అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని ' జకాత్' అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి రెండున్నర శాతం ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా యిస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి, సంతోషంలో పాలుపంచు కునేందుకు ఈ ' జకాత్ ' ఉపయోగపడుతుంది.

## ఫిత్రా

'జకాత్' తో పాటు ' ఫిత్రా' దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత వుంది. మూడుపూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగలో దానం చేయాలని ఇస్లాం మతం చెబుతోంది. దీనినే ' ఫిత్రాదానం' అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల క ృతజ్ఞతగా .. పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రాదానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. దీనివలన సర్వపాపాలు హరించబడి, పుణ్యం దక్కుతుందనే నమ్మకం వుంది. ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హ ృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి .ఈ విధంగా రంజాన్ నెల అంతా పవిత్ర కార్యక్రమాలతో ముగుస్తూనే ' షవ్వాల్' ' నెలవంక ప్రత్యక్షమవుతుంది. ఈ నెలవంక దర్శనమిస్తూనే ముస్లిం సోదరులు ఉపవాసవ్రతాన్ని విరమించి, మరుసటి రోజు ' రంజాన్ ' పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంతోషానందాలతో జరుపుకుంటారు. " ఇఫ్తార్ విందు ల్లో ఆత్మీయత సహృదయాలు ప్రసుప్తమవుతాయి. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా ద ృక్పథానికి ఇవి నిదర్శనం. ధార్మిక చింతనకూ, దైవభీతికి, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రంజాన్ నెల ఆలవాలం అవుతుంది. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి మహమ్మద్ ప్రవక్త బోధించిన మార్గాన్ని ' రంజాన్' సుగమం చేస్తుంది.

## రంజాన్ వేళలు

| తేది | వారం | సహర్ | ఇఫ్తార్ | తేది | వారం | సహర్ | ఇఫ్తార్ |
|---|---|---|---|---|---|---|---|
| 28 మే 2017 | ఆదివారం | 4.29 ఉ॥ | 7.15 సా॥ | 12-జూన్-17 | సోమవారం | 4.27ఉ॥ | 7.20 సా॥ |
| 29 మే 2017 | సోమవారం | 4.29 ఉ॥ | 7.15 సా॥ | 13-జూన్-17 | మంగళవారం | 4.27ఉ॥ | 7.20 సా॥ |
| 30 మే 2017 | మంగళవారం | 4.29 ఉ॥ | 7.16 సా॥. | 14-జూన్-17 | బుధవారం | 4.27ఉ॥ | 7.20 సా॥ |
| 31మే 2017 | బుధవారం | 429 ఉ॥ | 7.16 సా॥ | 15-జూన్-17 | గురువారం | 4.27ఉ॥ | 7.21 సా॥ |
| 1-జూన్-17 | గురువారం | 4.28 ఉ॥ | 7.16 సా॥ | 16-జూన్-17 | శుక్రవారం | 4.27ఉ॥ | 7.21 సా॥ |
| 2-జూన్-17 | శుక్రవారం | 4.28 ఉ॥ | 7.17 సా॥ | 17-జూన్-17 | శనివారం | 4.27ఉ॥ | 7.21 సా॥ |
| 3-జూన్-17 | శనివారం | 4.28 ఉ॥ | 7.17 సా॥ | 18-జూన్-17 | ఆదివారం | 4.27ఉ॥ | 7.21సా॥ |
| 4-జూన్-17 | ఆదివారం | 4.28 ఉ॥ | 7.17 సా॥ | 19-జూన్-17 | సోమవారం | 4.27ఉ॥ | 7.21 సా॥ |
| 5-జూన్-17 | సోమవారం | 4.28ఉ॥ | 7.18 సా॥ | 20-జూన్-17 | మంగళవారం | 4.27ఉ॥ | 7.22 సా॥ |
| 6-జూన్-17 | మంగళవారం | 4.27ఉ॥ | 7.18 సా॥ | 21-జూన్-17 | బుధవారం | 4.28ఉ॥ | 7.22 సా॥ |
| 7-జూన్-17 | బుధవారం | 4.27ఉ॥ | 7.18 సా॥ | 22-జూన్-17 | గురువారం | 4.28ఉ॥ | 7.22 సా॥ |
| 8-జూన్-17 | గురువారం | 4.27ఉ॥ | 7.19 సా॥ | 23-జూన్-17 | శుక్రవారం | 4.28ఉ॥ | 7.22 సా॥ |
| 9-జూన్-17 | శుక్రవారం | 4.27ఉ॥ | 7.19 సా॥ | 24-జూన్-17 | శనివారం | 4.29ఉ॥ | 7.23 సా॥ |
| 10-జూన్-17 | శనివారం | 4.27 ఉ॥ | 7.19 సా॥ | 25-జూన్-17 | ఆదివారం | 4.29ఉ॥ | 7.23 సా॥ |
| 11-జూన్-17 | ఆదివారం | 4.27ఉ॥ | 7.20 సా॥ | 26-జూన్-17 | సోమవారం | 4.29ఉ॥ | 7.23సా॥ |



# నందమూరి నియోజకవర్గంలో దాహం కేకలు



**హిందూపురం :** కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో సాగునీటికే కాదు కనీసం తాగునీరు కూడా అందక జనం అల్లాడు తున్నారు జిల్లాలోని హిందూపురం నియోజకవర్గంలో తాగు నీటిలభ్యత పరిస్థితి దారుణంగా ఉంది బిందె నీరు పది రూపాయలకు విక్రయిస్తున్నారు తెలుగుదేశం పార్టీ తరపున సినీనటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రజలు నీటి కష్టాలు తీరుస్తారని వాగ్ధానం చేసి మూడేళ్లు గడిచింది. బోర్లు ఎండిపోయాయి వెయ్యిఅడుగులు తవ్వితే కాని నీళు పడే పరిస్థితి లేదు చిత్రీవతి జయమంగళి నదులు పూర్తిగా ఎండిపోయాయి. హిందూపురం పట్టణంలో నీరు పెద్ద వ్యాపార మైనంది. గొల్లపల్లి వద్ద పున్నా ఆహోబిలం రిజర్వా యర్ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా శ్రీరామరెడ్డి సాగునీటి పథకాన్ని రూపకల్పన చేశారు, ఇప్పుడు ఇదొకటే ఇక్కడి ప్రజలకు దిక్క అయింది. టీడీపీని స్థాపించిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నియోజకవర్గంలో నీటి సమస్య పెద్ద చర్చనీయాంశమైంది తీవ్రమైన మంచినీటి కొరత ఉన్నపప్పటికీ బాలకృష్ణ పట్టించుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి బాలకృష్ణ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఇటీవల వామపక్షాలు వైసీపీ నిరసన ప్రదర్శన జరిపాయి. బాలకృష్ణ ఫొటోపక్కన ఏనుగు ప్రదర్శన అగ్రభాగాన నడిచింది. మహిళలు ఖాళీ బిందెలు పట్టుకుని ప్రదర్శనలో పాల్గొన్నారు ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికైన బాలకృష్ణ మూడు నెలల్లో మంచినీటి సమస్యను పరిష్కరి స్తానని వాగ్దానం చేసి మూడేళ్లు గడిచినా పరిష్కరించ లేకపోయా దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.

## చలివేంద్రాలను పరిశీలించిన చైర్మన్ బాబా ప్రసాద్

**రా.వా.ప్రతినిధి, మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు:** లక్ష్మీటాకీసు సెంటరు, మునిసిపల్ ఆఫీసు దగ్గర గతంలో ప్రారంభించిన చలివేంద్రాలను మునిసిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నీరు ట్యాంకర్ల ద్వారా చలివేంద్రాలను వస్తున్నాయా లేదా అని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చలివేంద్రాల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందజేయాలని తెలిపారు. తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సరే ఆయన దృష్టికి తీసుకురావాలన్నారు.

## వేసవిలో నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి : ఆర్డీవో



**రా.వా.ప్రతినిధి,కోనసీమ -జివిఎన్.రావ్ :** వేసవి కారణంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజలకు పూర్తిస్థాయిలో రానున్న పదిహేను రోజుల్లో త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులు ఈవోపీఆర్, ఆర్‌డీలను, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆర్డీవో జి.గణేష్‌కుమార్ ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఈవోపీఆర్, ఆర్‌డీలు, గ్రామ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో తాగునీటి ఎద్దడి నివారణపై తీసుకోవాల్సిన చర్యలను ఆర్డీవో సమీక్షించారు.

## మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేత



**రా.వా.ప్రతినిధి, మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు:** కట్టెల పొయ్యిలతో ఇబ్బందులు పడుతున్న మహిళల సమస్యల నుండి విముక్తి కల్పించాలని దీపం గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌పిజి గ్యాస్ లేని రోజుల్లో కట్టెలతో మహిళలు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారని, పొగ సమస్యల నుండి విడిపించేందుకు ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1999 సంవత్సరంలో దీపం పథకం ప్రవేశ పెట్టి గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నారని అన్నారు. వచ్చే జూన్ 2 నవ్యాంధ్ర దినోత్సవం నాటికి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షను అందజేసి పొగ రహిత రాష్ట్రంగా చేయాలని సంకల్పంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## శిక్షణా కార్యక్రమం పరిశీలన



**రా.వా.ప్రతినిధి, మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు:** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, కొల్లు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేది ఆదివారం ఉదయం 9 గం నుండి సాయంత్రం 4 గంటల వరకు స్దానిక హిందూ కళాశాల ఆడిటోరియంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కొల్లు ఫౌండేషన్ అధినేత కొల్లు నీలిమ తెలిపారు. శనివారం హిందూ కళాశాలలో నిరుద్యోగ యువతి యువకులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాన్ని కొల్లు నీలిమ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్ద మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మండల పార్టీ నాయకులు కుంచెనాని, బోలెం హరిబాబు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికే పెద్దపీట : ఎమ్మెల్యే ఆనందరావు



**రా.వా.ప్రతినిధి,కోనసీమ -జివిఎన్.రావ్ :** మహిళలు అన్నిరంగాల్లోను ముందుండాలని మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం గ్రామ పంచాయితీ కార్యాలయం, అమలాపురం రూరల్ మండలం కామనగరువు పంచాయితీ కార్యాలయం వద్ద మండలంలోని మహిళలకు దీపం పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పొగ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. అల్లవరం మండలపరిషత్ అధ్యక్షురాలు చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, జడ్‌పీటీసీ సభ్యురాలు వేగిరాజు ప్రవీణ, గ్రామ సర్పంచ్ కంకిపాటి సత్యవతి, అల్లవరం మండపరిషత్ అభివృద్ధి అధికారిణి వి.శాంతామణి, మండల తహసీల్దార్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## నీరు – ప్రగతిపై సీఎం టెలికాన్ఫరెన్స్



**రా.వా.ప్రతినిధి – అమరావతి :** మానవ ప్రయత్నంలో చిత్తశుద్ధి ఉంటే ప్రకృతి సహకారం కూడా పుష్కలంగా ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. నీరు – ప్రగతి పురోగతిపై సోమవారం ముఖ్యమంత్రి తన నివాసం నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగానికి నీరు అందుబాటులో ఉంచితే 15 శాతం వృద్ధిరేటు సాధించడం సులభమేనన్నారు. దేశం మొత్తం మీద ఎన్ని పంట కుంటలు నిర్మిస్తారో మన ఒక్క రాష్ట్రంలో అన్ని పంట కుంటలు తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందువల్ల, చిత్తశుద్ధితో కృషి చేసి 10 లక్షల పంట కుంటలు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో వర్షపాతం,భూగర్భ జలమట్టం వివరాలు తెల్సుకొని వాటి పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సెర్ఫ్ ద్వారా 10 వేల కిలోమీటర్ల అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లుగా సీఈవో కృష్ణమోహన్ వివరించారు. ప్రతి గ్రామంలో కనీసం ఒక కిలోమీటరు ప్లాంటేషన్ చేపడుతున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 50 వేల ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నమాని, దీనికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీలన్నింటిలో తాగునీటి ఎద్దడి లేకుండా నీరు సరఫరా చేస్తున్నట్లు పట్టణాభివద్ధిశాఖ కార్యదర్శి వలవన్ తెలిపారు.

## మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| జనరల్ స్టోర్స్ | శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| | ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| | ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| | తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| | దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |
| రియల్ ఎస్టేట్ | శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| | వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| | క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| | నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| | రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |
| రెస్టారెంట్స్ | గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| | బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| | శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| | అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| | చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| ఎలక్ట్రికల్ వర్క్స్ | ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| | న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| | స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| | గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 8985619057 |
| | | | | 9848407935 |
| | చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| | లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| | స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |
| జ్యూయలర్స్ | లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| | రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |



ఎం.బేగ్
శ్రీ కల్కి అందరివారు
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హా హా 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

## ఏటిఎం నుంచి ఫేక్ కరెన్సీ వస్తే ఎంచేయ్యాలి?




ఆర్థిక లావాదేవీలన్నీ యాంత్రాలలో పూర్తి చేస్తున్న ప్రస్తుత సమయంలో నగదు తీసుకోవడానికి మనం పూర్తిగా ఏటిఎంపైనే ఆధారపడుతున్నాం. రోజు తరబడి క్యాష్ లేకపోయినా.. క్యూ కట్టి మరీ ఏటిఎం నుంచి క్యాష్ తీసుకుంటున్నాం. ఇంత కష్టపడి తీసుకున్న కరెన్సీ ఫేక్ కరెన్సీ అని తెలిస్తే... బెంబెలెత్తిపోతాం. మరి ఏటిఎం నుంచి డ్రా చేసిన కరెన్సీలో షేక్ కరెన్సీ వస్తే వాటిని ఎలా మార్చుకోవాలి అన్నదానికే అవగాహన ఉండాలి.

చాలామంది ఏటిఎం అనగానే ఎనీ టైం మనీ అని అనుకుంటాను కానీ దీని అసలు రూపం 'ఎసిన్ క్రోనస్ ట్రాన్ షర్ మోడ్' బ్యాంక్‌లో ఖాతా ఉన్న ప్రతిఒక్కరికీ ఏటిఎం గురించి తెలుసు. ఏటీఎం మెషిన్ నుండే దొంగనోట్లు వస్తే ఏం చేయ్యాలో తెలియక తలపట్టుకుని గగ్గోలు పెడుతాం. కానీ వాటిని కూడా అసలైన నోట్లుగా మార్చుకునే పద్ధతి ఉంది.

- ఏటీఎం నుంచి డబ్బు విత్ డ్రా చేసినపుడు మీకు నోట్లలో గానీ, లెక్కల్లో తేడా అనిపిస్తే అక్కడే ఏటీఎం లోపలే ఉండి వాటిని లెక్కపెట్టాలి.
- దొంగ నోట్లు అని అనుమానం వచ్చినా, చిరిగిన నోట్లు వచ్చినా అప్పటికప్పుడే ఏటీఎంలోని సీసీ కెమెరా వైపు ఆ నోట్లను చూపించాలి.
- ఏటీఎంలో వచ్చిన నోటు నకిలీ అని తెలిస్తే వెంటనే అక్కడ ఉండే సెక్యూరిటీ గార్డుకు సమాచారం ఇవ్వాలి..
- సెక్యూరిటీ గార్డు దగ్గర ఉండే రిజిస్టర్‌లో మీరు విత్ డ్రా చేసిన మొత్తం, అసలైన నోట్లు ఎన్ని.. నకిలీ నోట్లు ఎన్ని వచ్చాయి. ఏటిఎం స్లిప్ నెంబర్, నోటు నంబర్లు, తేది, సమయం వివరాలు రాసి సంతకం చేయాలి.
- తర్వాత బ్యాంకుకి వెళ్లి మేనేజర్ కి ఒక లెటర్ ద్వారా కంప్లైట్ ఇవ్వాలి. లెటర్ తో పాటు ఏటీఎం స్లిప్ జీరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జీరాక్స్ లని జత చేసి, ఏటీఎం వద్ద రిజిస్టర్ లో రాసిన వివరాలని అందించాలి.
- బ్యాంకు వారు మీ దగ్గర ఉండే నకిలీ నోట్లని తీసుకుని వాటిని స్కాన్ చేసి నకిలీ నోట్ల కాదా! అని పరీక్షస్తారు. అవి నకిలీ నోట్లే అయితే మీరు ఇచ్చిన వివరాలని సరి చూసుకొని సరైన నోట్లని తిరిగి ఇస్తారు.
- రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం ప్రతి బ్యాంకు నకిలీ నోట్లను తీసుకుని సరైన కరెన్సీని ఇవ్వాలి. ఏ బ్యాంక్ వారైన అలా ఇవ్వకపోతే, తమకు ఏం సంబంధం లేదని మాట్లాడితే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి. రిజర్వ్ బాంకు ఇ - మెయిల్ కి కూడా తమ ఫిర్యాదును మెయిల్ రూపంలో పంపించాలి. స్థానికంగా ఉండే బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ అధికారులకు ఫిర్యాదు చేసి వేంటనే వారి నుండి తక్షణ సహాయాన్ని పొంది బ్యాంకు నుండి నకిలీ నకిలీ నోట్లకి బదులు అసలైన నోట్లని పొందవచ్చు.
- ఇలా కంప్లైంట్ చేసే సమయంలో ఏటియం స్లిప్‌ని, నకిలీ నోట్లని, కంప్లైంట్ లేటర్‌ని జిరాక్స్ తీసి లేదా మీ మొబైల్ తో ఫోటో తీసిపెట్టుకుంటే మంచిది.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెనుసవాల్

### బుసలు కొడుతున్న ఫ్యాక్షన్

కాల్‌మనీ, హవాలా,ఇసుక దందా, ఫ్యాక్షన్‌లతో రాష్ట్రంలో తెలుగుదేశ ప్రభుత్వపాలన మసకబారుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా వీటిపై శ్రద్ధ తీసుకోకుంటే ప్రజల తీర్పు ఆ పార్టీకి వ్యతిరేకంగా మరవచ్చు.పరిపాలనలో సుశిక్షుతులు, సీనియర్ రాజకీయవేత్తయిన చంద్రబాబు ఈ పరిస్థితులను మెరుగుపరచడానికి తక్షణమే కార్యోన్ముఖులు కావాలి.



**కర్నూలు :** సీమ గామాల్లో ఆదిపత్యపోరు, అధికార, ప్రత్యర్థి పార్టీల మధ్య వర్గపోరుల్లో ఫ్యాక్షన్ హత్యలు జరుగుతున్నాయి. రాజకీయంగా జిల్లాలో గతకొంత కాలంగా మార్పు వచ్చి, ఫ్యాక్షనిజం తగ్గుముఖం పట్టింది. అయితే, మొన్న జరిగిన సంఘటనతో కర్నూల్ జిల్లాలో ఫ్యాక్షన్ మళ్లీ పడగ విప్పింది. 2004లో వైఎస్ రాజశేకర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యే పరిటాల రవి హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. మరుసటి ఏడాది కర్నూలు జిల్లాలో ఫ్యాక్షనిస్టుగా ముద్ర పొందిన కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడుతో పాటు, సుమారు 11 మందిని ప్రత్యర్థులు వేటకొడవళ్లతో దారుణంగా హత్య చేశారు. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తికి అనుచరుడుగా గుర్తింపు పొందిన నాయుడు హత్య దేవరకొండ, పత్తికొండ, డోన్ నియోజకవర్గాల్లో సంచలనం రేపింది. పత్తికొండ నియోజకవర్గంలో సీపీఎం ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎర్రగుడి ఈశ్వర రెడ్డి 1979లో ఆదోని వెళుతుండగా ప్రత్యర్థులు కాపుకాసి, బస్సులోనుంచి కిందకులాగి హత్య చేశారు. టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికైనా మహ భలేశ్వర గుప్తాను2005 లో దేవాలయానికి వెళ్లి వస్తుండగా.1989 లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన పాటిల్ శేషిరెడ్డిని ప్రత్యర్థులు అత్యంత దారుణంగా హత్యలు చేశారు. మాజీ ఎంపీ మద్దూరు సుబ్బారెడ్డిని ప్రత్యర్థులు కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అత్యంత దారుణంగా హత్య చేశారు. ఆళ్ళగడ్డలో నియోజకవర్గం,గోవింపల్లెలో రాత్రి భోజన అనంతరం వాకింగ్‌కు వెళ్లిన వైసీపీ నాయకులు ఇందుకూరు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలను ప్రత్యర్థులు దారుణంగా హత్య చేసిన ఘటన జరిగి 20 రోజులు కూడా కాకముందే పత్తికొండ నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి చెరుకులపాడు నారాయణరెడ్డితోపాటు ఆయన అనుచరుడు సాంబశివుడును సినిమా ఫక్కీలో అత్యంత దారుణంగా హత్యకు చేశారు. నారాయణరెడ్డి వైసీపీ సమ స్వయకర్తగా పనిచేస్తున్నారు. నారాయణరెడ్డి,ఆయన అనుచరుడు సాంబశివుడిని కిరాతకంగా గొంతుకోసి హత్య చేశారు. ఈ హత్యలకు ముందు 15 రోజుల నుంచి ప్రత్యర్థులు రిక్కి నిర్వహించి, ప్రణాళిక రూపొందినట్లు సమాచారం,నారాయణరెడ్డిని హత్య చేసేందుకు పక్కాపథకం రచించి, నిర్మాణంలో ఉన్న కల్వర్టును ఎంపిక చేసుకొన్నారు. తన స్వగ్రామమైన చెరుకుల పాడులో 2006లో కురువ బీసన్నతోపాటు ఆయన సోదరుడు హత్య కేసులో నిందితుడైన నారాయణరెడ్డి రాజీ కావడంతో ఆయనపై ఉన్న కేసును కొట్టివేశారు. దీంతో బీసన్న కుటుంబ సభ్యులు గ్రామాన్ని వదిలారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగా, ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణామూర్తి తనయుడు కేఈ శ్యాంబాబు గ్రామం విడిచిన నారాయణ రెడ్డి ప్రత్యర్థులు బీసన్న కుటుంబాలను గ్రామానికి చేర్చారు. నారాయణరెడ్డి హత్యపై పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం వేట ప్రారంభించారు. ఇప్పటికే ఇరువురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. ఈ కేసులో మొత్తం 15 మందిని అరెస్టు చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా కేసు విచారించి, ఇలాంటి ఘటను జిల్లాలో మరోసారి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# జస్టిస్ కర్ణన్ కాళ్లబేరం



కోల్‌కత్తా హైకోర్టు జడ్జిగా వున్న జస్టిస్. సి.ఎస్ కర్ణన్ అనుచితంగా ప్రవర్తించారని, సుప్రీంకోర్టు ఆయన మీద కోర్టు ధిక్కార అభియోగాన్ని ధ్రువీకరిస్తూ, ఆరు నెలల కారాగార శిక్ష విధించింది. సర్వీసులో వున్న హైకోర్టు జడ్జి పై ఈ తరహా చర్య తీసుకోవటం ఇదే ప్రథమం. దీంతో ఆరెస్టు కోసం పోలీసులు వెళ్ళారు. అయితే ఆయన పోలీసులకు చిక్కలేదు.. న్యాయవ్యవస్థ చరిత్రలో ఒక జడ్జి ఇంతలా తిరుగుబాటు బావుటా ఎగరేయడం ఇదే మొదటి సారి. సుప్రీంకోర్టుకు క్షమాపణ చెబుతానంటూ సుప్రీంకోర్టులో అతని న్యాయవాది వాదించినప్పటికీ ఆరునెలల శిక్షాకాలాన్ని తగ్గించడానికి అత్యున్నత కోర్టు ససేమిరా అంది. దీంతో ఆయన తరపు న్యాయవాది రాష్ట్రపతిని క్షమాబిక్ష అడుగుతున్నారు. అయితే జూన్ నెలాఖరుకు ఆయన పదవీకాలం ముగియనుంది.త్వరలో రిటైర్ కానున్న న్యాయమూర్తికి ఇంత శిక్ష అవసరమా అనేవారు ఉన్నారు. కర్ణన్ తగిన 'శాస్తి' జరిగిందని చెప్పే న్యాయకోవిదులు ఉన్నారు.

వాస్తవానికి జస్టిస్ కర్ణన్ లేపిన దుమారం ఆరేళ్ళ క్రిందటిది.మద్రాసు హైకోర్టు జడ్జిగావుంటుండగా(2011లో) ఆయన జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్( ఎన్‌సిఎస్‌సి) కు ఒక ఫిర్యాదు చేశాడు. అప్పటి వరకూ ఆయన 'దళిత సామాజిక వర్గం' నుంచి వచ్చినట్లు లోకానికి తెలియదు. తాను ఒక ఫంక్షన్ లో వున్నప్పుడు తన పక్కన 'సోదర న్యాయమూర్తి' బూటు తనకి రాసుకునేట్టుగా కాలు మీద కాలేసుకుని కూర్చున్నాడు. తాను దళితుడు కావటం వల్లనే, న్యాయమూర్తిగా వున్నప్పటికీ, ఇలా అవమానించారన్నది ఆయన ఫిర్యాదు సారాంశం. జస్టిస్ కర్ణన్ అక్కడితో ఆగలేదు. న్యాయమూర్తుల నియామకాలపై వచ్చిన ఒక ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని( పిల్‌ని) మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ విచారిస్తుండగా, జస్టిస్ కర్ణన్ హఠాత్తుగా కోర్టు హాలులో ప్రత్యక్షమయి 'న్యాయమూర్తుల నియామకం న్యాయబద్ధంగా లేదు' అని కామెంట్ విసిరి వెళ్ళిపోయారు. ఇంకోసారి మరో జడ్జి 'ఇంటెర్న్' గా వున్న మహిళా జడ్జిని లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపణలు కూడా చేశారు. ఆ తర్వాత ఆయన తనకు అప్రధానమైన బాధ్యతలు అప్పగించారని సెలవు మీద వెళ్ళటమూ, ఆపై కోల్‌కొతా హైకోర్టుకు బదలీ చెయ్యడం జరిగింది. ఆయన ఇంతటితో ఆగలేదు.. న్యాయమూర్తులపై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. సుప్రీంకోర్టు ప్రధాని న్యాయమూర్తితో సహా ఐదుగురిపై ఆయన నివాసాన్నే కోర్టుగా చేసి న్యాయవిచారణకు హాజరవ్వాలని ఆదేశాలు జరీ చేసి, వారు హాజరు కాకపోవడంతో ఐదేళ్ల శిక్ష కూడా విధించారు. దీంతో ఆయనకు మతిభ్రమించిందేమోనని కోర్టు మానసిక విశ్లేషకులను పంపింది. తాను సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానంటూ వారిని తిప్పిపంపారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కోర్టు అతనికి ఆర్నెల్ల జైలుశిక్ష విధించింది. జస్టిస్ కర్ణన్ ఒక జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుమారుడు కావడం గమనార్హం.

\- బోస్

## రాష్ట్రమంత్రి నారాయణను పరామర్శించిన చైర్మన్ బాబా ప్రసాద్



**నారాయణను పరామర్శిస్తున్న చైర్మన్ బాబా ప్రసాద్, తదితరులు**

**రా.వా.ప్రతినిధి, మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు:** రాష్ట్రమంత్రి నారాయణ కుమారుడు నితీష్ మృతి విద్యారంగానికి తీరని లోటు అని మునిసిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ అన్నారు. శనివారం నెల్లూరులో మంత్రి నారాయణను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నితీష్ వినూత్న మార్పులు తీసుకువచ్చారని అన్నారు. నితీష్ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో షేక్ అమీర్, తలారి రాంబాబు, అబ్దుల్ అజీం, కౌతవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 4న భీమవరంలో హోదా సదస్సు

**ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ రాక**



**రా.వా.ప్రతినిధి-విజయవాడ :** ఏపీకి ప్రతేక హోదా కోసం జూన్4వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా భీమవంలో కాంగ్రెస్ ఆధ్వర్యాన 14 జాతీయ పార్టీలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని దీనికి ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహులు గాంధీ విచ్చేస్తున్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు చెప్పారు విజయవాడలోని పీసీసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసాసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల మహాస మహాసమ్మేళనం రాష్ట్ర చరిత్రలో అబద్దాల అమిత్‌షా సభగా చిరస్థాయిగా నిలిపోతుందని విమర్శించారు బీజేపీ నాయకులకు ఏపీలో ఆ పార్టీ బలోపేతం కంటే రాష్ట్రావృద్ధికి కృషి చేస్తే రాష్ట్రానికి కొంతమైనా మేలు జరిగేదని అన్నారు కేంద్రంలో బీజేపీ ప్రవేశపెట్టిన 106 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరిందో చెప్పాలని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో టీడీపీ- బీజేపీలు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుంటే 2019లో రెండు పార్టీలూ గాలిలో కలిసిపోతాయని దుయ్యబట్టారు ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని తొలికేక పెట్టిన నాయకుడు రాహుల& గాంధీనేనని పేర్కొన్నారు భీమవరంలో 14 జాతీయ పార్టీల నేతలతో హోదా కోసం బహింరంగ నిర్వహణ కోసం పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

## ముఖ్యమంత్రికి కింజరపువారి పెళ్లిపిలుపు

**శ్రీకాకుళం సిటీ:** శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు వివాహానికి రావలసిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆహ్వానిస్తూ శుభలేఖ అందజేశారు. జూన్ 14న రాత్రి 3:01 గంటలకు విశాఖ ఆంధ్రాయూనివర్శిటీ మైదానంలో వివాహం, 18న శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో విందుకు హాజరుకావాలని కోరారు. తప్పకహాజరవుతానని చెబుతూ పెళ్లి ఏర్పాట్లపై సీఎం అడిగి తెలుసుకున్నారు.

## విజయవాడ బాలిక'ఆలియా'కు నాసా పురస్కారం

**రా.వా ప్రతినిధి- విజయవాడ (గాంధీనగర్) :** అమెరికా ప్రతిష్టాత్మక కానర్డ్ స్పిరిట్ ఆఫ్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ - 2017 అవార్డుకు నగరానికి చెందిన పదో తరగతి విద్యార్థి ఆలియా మహ్మద్ ఎంపికయ్యారు. ప్రసుత్తం ఈమె అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో నివసిస్తున్నారు. ఈమె తండ్రి ఆసీఫ్ మహ్మద్ విజయవాడ నగర వాసి. ప్రతి ఏటా ఫ్లోరిడా, అమెరికాలోని కెన్నెడీ స్పేస్ సెంటరు నాసా ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తారు. నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఆలియా తన ముగ్గురు మిత్రులతో కలిసి రిస్టుబ్యాండులా ఉండే ఫ్రొరేనాటా సాధనాన్ని కనిపెట్టారు. గాలి, చెమటలోని మాదక ద్రవ్యాలను ఈ పరికరం పసికట్టగలదు. నాసా నేతృత్వంలో ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా పోటీల్లో పాల్గొన్న 142 టీమ్‌లో 12 టీమ్‌లు ఫైనల్స్‌కు అర్హత సంపాదించగా, అందులో ఆలియా టీమ్‌ను విజేతగా ప్రకటించి అవార్డు ప్రదానం చేశారు.

# ఎవరికోసం ఈ సైనికులు ?





అసమాన పరాక్రమ వీరులుగా అంతర్జాతీయంగా భారత సైన్యానికి పేరుంది. అయితే ఈ మధ్య కాశ్మీరులో జరిగిన ఘటన నేపథ్యంలో వీరిపై కూడా నీలినీడలు ముసురుకుంటున్నాయి.

కాశ్మీరులో పోలింగ్ నేపథ్యంలో పెట్రోల్‌బాంబులు, రాళ్లురువ్వుతున్న ఆందోళనా కారుల నుంచి రక్షించుకునేందుకు సైన్యం ఫరూక్ అహ్మద్‌దర్ అనే వ్యక్తిని జీపు ముందు కట్టి తమకు రక్షణ కవచంగా వాడుకుంటాన్ని ప్రజాహక్కుల, పౌరసంఘాలు తీవ్రంగా విమర్శిస్తుంటే..మిలటరీ,రాజకీయనాయకులు మాత్రం సమర్థించుకుంటున్నారు. ఆ సమయంలో అల్లరి మూకలను తరిమికొట్టేందుకు కాల్పులు జరిగి ఉంటే కనీసం 12 మంది చనిపోయి ఉండేవారని ఈ ఘటనకు పాల్పడ్డ మేజర్ లీతుల్ గగోయ్ మిలటరీ కోర్టుకు తెలుపగా, కోర్టు అతని చర్యను సమర్థించి చాకచక్యంగా వ్యవహరించాడని మెచ్చుకోగా, ఆర్మీచీఫ్ బిపిన్ రావత్ 'కమెండేషన్ కార్డు' అవార్డును ప్రకటించడం మానవహక్కులను కాలరాయడమే అని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

1,200 మంది ఆందోళనకారులు ఐటీబీపీ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందిని చుట్టుముట్టి రాళ్లు విసురుతామనీ, పోలింగ్ బూత్‌ను తగలబెడతామని బెదిరించారని గగోయ్ తెలిపారు. తాము వెళ్లి వారందరినీ కాపాడామనీ, అప్పుడు కాల్పులకు అనుమతించి ఉంటే కనీసం 12 మందైనా చనిపోయుండేవారని ఆయన వివరించారు. విపత్కర సమయంలో గగోయ్ సమయస్ఫూర్తిగా వ్యవహరించారని సైనికాధికారులు చెబుతున్నారు.

అయితే సాధారణ పౌరులను రక్షించడానికే సైన్యం ఉందికాని, పౌరులను కవచంగా వాడుకోవడం భారత రాజ్యాంగ వ్యతిరేకమని, జెనీవ ఒప్పందం మేరకు యుద్ధనేరం అవుతుందని రాజనీతి శాస్త్రజ్ఞులు గుర్తు చేస్తున్నారు. దీంతో కాశ్మీర్ ప్రజలకు సైన్యం పట్ల ఏహ్య భావం మరింత పెరుగుతుందని, ఇది మరిన్ని తీవ్రపరిణామాలకు దారి తీస్తుందన్నారు.

బాధితుడు ఫరూక్ అహ్మద్ దార్ మాట్లాడుతూ తాను రాళ్లు విసరలేదని, ఆ రోజు ఓటు వేశానన్నాడు. 28 కిలో మీటర్లు జీపుకు కట్టి తిప్పించారని ఉదయం10.45 నుండి సాయంత్రం 7.30 వరకు మంచినీళ్లు కూడా ఇవ్వలేదని అహ్మద్‌దర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్9న జరిగిన బైపోల్ రోజున రాళ్లు విసిరిన వారి నుండి తాము రక్షించుకునేందుకు నన్ను ఆర్మీ వాహనానికి ముందు కట్టారని దర్ తెలిపారు. ఒక వేళ ఆర్మీ చీఫ్ బంధువును వాహనానికి కట్టి హ్యూమన్ షీల్డ్‌గా వాడుకున్నట్లయితే మేజర్ లీతుల్ గగోయికి అవార్డు ఇచ్చేవారా అని బాధితుడు వాపోయారు. ఆర్మీ ఛీఫ్ బిపిన్‌రావత్ మేజర్ గగోయికి అవార్డు ఇవ్వటం ముమ్మాటికీ నా మీద కక్షసాంధింపేనన్నారు. ఈ ఘటన తరువాత తాను ఇంట్లో నుండి బయటకు రాలేనంత బాధగా ఉందని,

నిద్రపోయినప్పటికి భయంకరమైన ఆర్మీ జీపు నా దగ్గరకి వస్తున్న కలలు నన్ను బాధిస్తున్నాయని దర్ తెలిపారు. ఈ ఘటనతో మా అమ్మ కూడా తీవ్ర మనోవేదన అనుభవిస్తోందని , చనిపోయేంత వరకు ఈ దుర్ఘటన నన్ను వేధిస్తుందని అహ్మద్‌దర్ వాపోయారు. భారత సైన్యం పై రాష్ట్ర మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశానన్నారు.

– ఖాన్

# మాంచెస్టర్‌లో మారణ హోమం..



అగ్రరాజ్యాల కుళ్లు,కుతంత్రాల్లో పుట్టుకొచ్చిందే ఉగ్రవాదం.. దీని బారిన పడింది మాత్రం పాకిస్తాన్, భారత్‌లే.. ఈ రెండు దేశాల్లో మారణహోమం జరిగినపుడు, ఘటనా స్థలాల్లో బాధితుల ఆర్తనాదాలు ,మృతుల బంధువుల రోదనలు వినిపించినపుడు ప్రపంచ దేశాలన్నీ నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించినట్లు సంతాప సందేశాలు పంపి, చేతులు దులుపుకునేవారు. ఇంకా చెప్పాలంటే రెండు దేశాలకీ మధ్య మరింత ఘర్షణాత్మక వాతావరణాన్ని సృష్టించేవారు. అంతేకాని ఎప్పుడు ఈ ఉగ్రవాదాన్ని అరికట్టే ప్రయత్నం మాత్రం చెప్పలేదు.. ఎప్పుడైతే బిన్‌లాడెన్ 2001 అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను బిన్‌లాడెన్ ఆత్మాహుతి దళం కూల్చివేసిందో అప్పటి నుంచి ప్రపంచదేశాలకు ఉగ్రవాదం అంటే ఏమిటో తెలిసి వచ్చింది.. ఆసియా దేశాల్లో ఉగ్రవాద ఘటనలు జరిగితే చలికాసుకుందామంటే కుదరది అది తమ ఇంటికి కూడా అంటుకుందని అప్పుడే అగ్రరాజ్యాలు తెలుసుకున్నాయి. ఇప్పుడది మహోజ్వల జ్వాలగా ప్రపంచాన్ని వణికిస్తోంది. అయితే అది ఆయుధాలతో అంతమొందించేది కాదు.. ప్రపంచవ్యాప్తంగా కొన్ని వర్గాలపై జరుగుతున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ దాడిని ఆపి వారిని నవసమాజంలోకి ఆహ్వానించాలి.

ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్‌లో జరిగిన అమెరికా పాప్‌గాయని ఆరియానా గ్రాండే సంగీత కచేరీలో చిన్నారులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దాదాపు 21 వేల మందితో ప్రాంగణం నిండిపోయింది. కార్యక్రమం తుదిదశకు చేరుకుంది మరో పాటతో కార్యక్రమం ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఇంతలో వేదిక దగ్గర ఓ అపరిచితుడు బాంబుతో తనను తాను పేల్చుకున్నాడు. అంతే... చిన్నారుల మృతదేహాలు గాలిలో ఎగిరి పడ్డాయి. భయంతో జనం పరుగులు తీశారు. ఈ ఘటనలో 22 మంది మృతి చెందారు. మరో 60 మంది గాయపడ్డారు. పోలీసులు రంగంలోకి దిగి, సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అస్పత్రులకు తరలించేందుకు 60 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశారు. ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లుగా అనుమానిస్తున్న అగంతకుడి మృతదేహాన్ని గుర్తించారు. దాడి జరిగిన కొద్ది గంటల్లోనే ఐఎస్ స్పందించింది. ఈ ఉగ్రదాడికి బాధ్యత తమదేనని ఐఎస్ స్వయంగా వెల్లడించింది. ఆత్మాహుతి దాడికి తెగించిన ఉగ్రవాది తండ్రి, సోదరుడిని లిబియాలో అరెస్టు చేశారు. ఉగ్రదాడి సమాచారం తెలియగానే ప్రధాని థెరిసా మే తీవ్రంగా ఖండిస్తూ, దిగ్భ్రాంతినీ వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో 2005 తరువాత ఇదే అత్యంత భయానక ఉగ్రదాడిగా భావిస్తున్నారు. నాటి ఉగ్రదాడిలో లండన్ రవాణా వ్యవస్థ లక్ష్యంగా జరిపిన విధ్వసంకర దాడిలో మొత్తం 52 మంది దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. గత నెలలో పారిస్ వెస్ట్‌మినిస్టర్ దుర్ఘటన, బెర్లిన్‌లో క్రిస్మస్ మార్కెట్ దురాగతమూ, తరువాత ఫ్రాన్స్‌లోని నీస్‌లో ఉగ్రదాడులు జరిగాయి. బ్రిటన్ జాతీయ ఎన్నికలు జూన్ 8 నజరగనున్న సంగతి తెలిసిందే. ఇందుకు మూడు వారాలు ముందుగా ఉగ్రదాడులు జరగడం వెనుక పెద్ద కుట్రదాగి ఉంటుందని భావిస్తున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీన్నీ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నాయి. దాడి సమాచారం తెలియగానే ఆయా పార్టీలన్నీ ప్రచారానికి స్వస్తి పలికాయి. ప్రధానిథెరిసా మే దుర్ఘటనపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. పిల్లలు, యువకులను అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడులకు పాల్పడటం చాల హేయమైన చర్యని హోం కార్యదర్శి అంబర్ రూడ్ వ్యాఖ్యానించారు. ట. దర్యాప్తు వేగంగా జరిపేందుకుగాను అవసరమైన అన్ని అవకాశాలతో రంగంలో మోహరించినట్లు చెప్పారు. మాంచెస్టర్ ఎరీనాను చేరుకునే రహదారులన్నింటినీ పోలీసులు తమ స్వాధ్వనంలోకి తీసుకున్నారు ఆ ఉగ్రదాడిని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులూ ఖండించారు. మాంచెస్టర్ విషాద దాడి తనను కలచి వేసిందని మాంచెస్టర్ మేయర్ యాండీ బర్న్‌హామ్ అన్నారు. ఎవరో చేసిన ఘాతుకాలకు అమాయకులు బలయ్యారు.

## నా గుండె బద్దలైంది : ఆరియానా గ్రాండే

ఎంతో మంది తనను అభిమానించే వారు తన సంగీతం కోసం సమయం వెచ్చించినవారు కళ్లముందే నిర్జీవులుగా పడి ఉండటం, అంతవరకు హుషారుగా కేరింతలు కొట్టిన వారు అంతలోనే ఆర్తనాదాలతో విలపించడం అరియానా గ్రాండే ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ దురదృష్ట ఘటన తర్వాత ఆమె తన సంగీత కార్యక్రమాలన్నింటినీ వాయిదా వేసుకున్నారు.

## వెల్లివిరిసిన మానవత్వం



మాంచెస్టర్ దాడి తర్వాత బ్రిటన్ పౌరులు చూపిన సమయస్ఫూర్తి మెచ్చదగింది. దాడి తర్వాత రైల్వేస్టేషన్‌ను మూసివేయడంతో రాత్రివేళ తమ ఇళ్లకు, గమ్యస్థానాలకు ఎలా చేరాలో తెలియక భయాందోళనకు గురైన వారికి స్థానికులు ఎంతో చేదోడువాదోడుగా నిలిచారు. కొండంత ఓదార్పునిచ్చారు. తమ ఇళ్లకు ఆహ్వానించారు. క్యాబ్ డ్రైవర్లు సైతం ఉచితంగా బాధితులను ఇళ్లకు చేర్చారు. పౌరులు ప్రదర్శించిన పరిణతి పాలకులకు గుణపాఠం లాంటిదే. ఇటువంటి సందర్భాల్లో సంయమనం కోల్పోకుండా ఎలా ప్రకటనలు ఇవ్వాలి, ఎలాంటి చర్యలు చేపట్టాలనేది పాలకులకు మార్గదర్శకం చేసినట్లయింది. అలక్ష్యాన్ని వీడి, అప్రమత్తత మరింతగా పెంచుకోవాల్సిన అవసరాన్ని దాడి ప్రపంచ దేశాలకు గుర్తుచేస్తోంది.

– బోస్




Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18